ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



ఒక్కసారి లే కన్నా.. 7

మోటారుబైక్ అదుపుతప్పి ఆటో ఢీకొని బాలుడి మృతి

శివకోడు హైవే స్కూటర్ దగ్ధం 7

మహనీయుడు అంబేడ్కర్

» కలెక్టర్ మహేష్‌కుమార్

» జిల్లావ్యాప్తంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

అమలాపురం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కీలక పాత్ర పోషించారని, రాజ్యాంగంతో దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు కలెక్టర్ మహేష్‌కుమార్, జేసీ టి.నిషాంతి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జిల్లావ్యాప్తంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంత్రి సుభాష్ రామచంద్రపురం, కె.గంగవరం మండలాల్లోను, ఎంపీ హరీష్ ఐ.పోలవరం మండలంలో జరి గిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, జేసీ నిషాంతి



జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎస్పీ కృష్ణారావు



రామచంద్రపురంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సుభాష్

మామిడి.. నేలబడి..



ఈదురుగాలుల బీభత్సానికి ధర్మవరంలో నేలరాలిన మామిడి





» రారాజు మామిడికి గడ్డురోజు

» ఉమ్మడి తూ.గో.జిల్లాలో అకాల వర్షాలతో తీవ్ర నష్టం

» తీవ్ర ఈదురుగాలులతో భారీగా రాలిపోయిన మామిడికాయలు

» ఈదురుగాలులకు 16 వేల ఎకరాల్లో నష్టం.. రైతులు లబోదిబో

» ఉమ్మడి జిల్లాలో 38,500 ఎకరాల్లో మామిడితోటలు.. ఒక్క కాకినాడ జిల్లాలోనే 18,400 ఎకరాల్లో సాగు

» ఉమ్మడి జిల్లా నుంచి ఏటా రెండు లక్షల మెట్రిక్ టన్నుల కాయల దిగుబడి

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

చూడగానే నోరూరించే మామిడి పండ్లు ఈ సీజన్‌లో కొనడం కష్టంగానే కనిపిస్తోంది.. అకాల వర్షాలు, వడగండ్లు... ఈదురుగాలులుతో కొన్నిరోజులుగా ఉమ్మడి జిల్లాలో మామిడికి తీవ్రంగా నష్టం వాటిల్లింది.. ఎక్కడికక్కడ చెట్ల నుంచి కాయలు భారీగా నేలరాలిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.. మరో రెండు వారాల్లో కాయలు పక్వానికి వచ్చే దశలో ఉండగా, అకాల వర్షాలు విరుచుకుపడడడంతో కాయలన్నీ ఎందుకు పనికిరాకుండా పోయిన పరిస్థితితో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఈ ఏడాది మామిడి పూత ఆశాజనకంగా ఉండడంతో మంచి లాభాలు వస్తాయని రైతులు అంచనా వేసుకున్నారు. అటు వ్యాపారులు సైతం లక్షల్లో అడ్వాన్సులు ఇవ్వడంతో రైతులు పెట్టుబడి భారీగా పెట్టారు. తీరా అకాలవర్షాలు తీవ్రంగా దెబ్బతీశాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 వేల ఎకరాల్లో తోటల్లో నేలరాలిన కాయలకు ఇప్పుడు ధరలు కూడా రాకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. వాస్తవానికి ఉమ్మడి జిల్లాలో 38,500 ఎకరాల్లో మామిడి తోటలు సాగవుతుండగా, ఒక్క కాకినాడ జిల్లాలోనే 18,400 ఎకరాల్లో ఉన్నాయి. ఏటా రెండు లక్షల మెట్రిక్ టన్నుల కాయల దిగుబడి జరుగుతుండగా, ఈ దఫా సగానికి పైగా దిగుబడి పడిపోయే ప్రమాదం ఉంది.

మామిడీలా..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈనెలలోనే పలుసార్లు అనేక మండలాల్లో తీవ్రంగా ఈదురుగాలులు, వడగండ్ల వర్షాలు కురిశాయి. దీంతో చెట్లకు ఉన్న యాభై శాతానికిపైగా కాయలు రాలిపోయాయి. కాస్తోకూస్తో మిగిలిన కాయల నాణ్యత సైతం దెబ్బతినడంతో పెట్టుబడులు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. పక్వానికి ముందే రాలిపోయిన మామిడి మార్కెట్లకు వచ్చినా కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపించడం లేదు. అటు తాండ్ర తయారీదారులు అతి తక్కువ ధరకు కొనుగోలు చేస్తుండడంతో రైతులు లబోదిబోమంటున్నారు. వాస్తవానికి ఈ ఏడాది మామిడి పూత నూరుశాతం వచ్చింది. కాయలు సైతం 70శాతానికిపైగా నిలబడ్డాయి. ఫలితంగా భారీగా మార్కెట్ ఉంటుందని రైతులు భావించారు. ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారులు వచ్చి కాయలు చూసి లక్షల్లో రైతులకు అడ్వాన్సులు ఇచ్చారు. దీంతో లాభాలొస్తాయన్న అంచనాలతో రైతులు సైతం పెట్టుబడులు భారీగా పెట్టారు. ప్రధానంగా ఈసారి బంగినపల్లి టన్ను రూ.60 వేలు, కొత్తపల్లి కొబ్బరి టన్ను రూ.90 వేలు, పండూరు మామిడి టన్ను రూ.65 వేల వరకు ధర వెళ్తుందని రైతులు భావించారు. వాస్తవానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 38,500 ఎకరాల్లో మామిడి తోటలు సాగవుతున్నాయి. ఇందులో అత్యధికంగా కాకినాడ జిల్లాలోనే 18,400 ఎకరాల్లో సాగవుతోంది. ఏటా ఉమ్మడి జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల వరకు మామిడి దిగుబడి అవుతుంది. ఇందులో 600 టన్నుల వరకు ఒక్క దక్షిణ కొరియాకే ఎగుమతి అవుతాయి. ఇందులో ఎక్కువగా కాకినాడ జిల్లా నుంచి అధిక ఎగుమతులు జరుగుతాయి. అత్యధిక సాగు కాకినాడ జిల్లాలోని ప్రత్తిపాడు మండలం, గొల్లప్రోలు, తుని, తొండంగి, కోటనందూరు, శంఖవరం, రౌతులపూడి, జగ్గంపేట, గండేపల్లి మండలాల్లో తోటలున్నాయి. అటు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో రామచంద్రపురం, మండపేట, ఆలమూరు తదితర ప్రాంతాల్లో వివిధ రకాల మామిడి తోటలున్నాయి. తూర్పుగోదావరి జిల్లాలో రాజానగరం, రాజమహేంద్రవరం రూరల్, సీతానగరం తదితర మండలాల్లో రైతులు వందల ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. అయితే తాజాగా కురిసిన అకాల వర్షాలు, ఈదురుగాలులతో ఉమ్మడి జిల్లాలో 16 వేల ఎకరాల్లో తోటలకు నష్టం వాటిల్లినట్టు అంచనా. అయితే మరో రెండు వారాల్లో చెట్ల నుంచి కాయలు దించడానికి అంతా సిద్ధం చేసుకుంటున్న తరుణంలో అకాల వర్షాలతో రైతుల ఆశలన్నీ ఆవిరయ్యాయి. ప్రధానంగా ఈవారంలో మూడుసార్లు కురిసిన భారీ వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ముఖ్యంగా ఆదివారం రాత్రి వీచిన భారీ ఈదురుగాలులు, వడగండ్ల వానతో నష్టం మరింత పెరిగింది. పది రోజుల వ్యవధిలో కాయలు కోసి మార్కెట్‌కు పంపడం తరువాయి అనే దశలో వీచిన పెనుగాలుల ప్రభావంతో మామిడితోటల్లో కాయలన్నీ నేలరాలిపోయాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎక్కడ మామిడి తోటలు చూసినా రాలిపోయిన మామిడికాయలు గుట్టలు, గుట్టలుగా కనిపిస్తున్నాయి. సాధారణంగా ఏప్రిల్ చివరి వారం నుంచి మార్కెట్‌కు నాణ్యత కలిగిన మామిడి రాక ప్రారంభమవుతుంది. అంతకంటే ముందుగానే మామిడి వచ్చినా వాటి నాణ్యత అంతంతమాత్రంగానే ఉంటుంది. ఈ ఏడాది మామిడి మార్కెట్ ఆశాజనకంగా ఉండడం, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి ఆర్డర్లు ఉన్న నేపథ్యంలో తమ పంట పండుతుందని రైతులు ఆశించారు. అయితే ఈదురుగాలులకు ఎక్కడిక్కడ మామిడికాయలు రాలిపోవడంతో వారు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. మామిడితోటల్లో రాలిన మామిడిని ఏరి గుట్టలుగా పోయడంలో రైతులు నిమగ్నమయ్యారు. రాలిన మామిడికి ఏరివేత కూలి వస్తే అదే చాలని చెబుతున్నారు. మరోవైపు చెట్లకు మిగిలి ఉన్న మామిడి నాణ్యత సైతం దెబ్బతినే ప్రమాదముందని ఆందోళన చెందుతున్నారు.

కాయరాలితే నష్టం చెల్లింపు నిల్

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

మామిడి, జీడిమామిడి వంటి పండ్లకు సంబంధించి ఈదురుగాలుల వల్ల కాయలు రాలిపోతాయి. చెట్ల కొమ్మలు విరిగిపోతుంటాయి. కానీ ప్రభుత్వ నిబంధన ప్రకారం ఏకంగా చెట్లు నేల కూలి తేనే పరిహారం ఇస్తారు. ఎన్నికాయలు రాలిపోయినా, చెట్లు కొమ్మలు విరిగిపోయినా పరిహారం రాదు. నిజానికి లక్షల్లో కౌలు చెల్లించి మామిడి తోటలు రైతులు తీసుకుంటారు. కాయలు రాలిపోతే మొత్తం నష్టపోతారు.

దిండి-చించినాడ వంతెనపై.. లైట్లు వేయరా?



చించినాడ-దిండి వంతెనపై లైట్లు వేయకుండా వదిలేసిన దృశ్యం

మలికిపురం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఉభయ గోదావరి జిల్లాలను కలుపుతూ నిర్మించిన వంతెనపై లైట్లు లేకుండా దశాబ్ద కాలం పట్టినా పాలకులు స్పందించకపోవడంపట్ల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఉభయ గోదావరి జిల్లాలనుంచి వేలాదిగా ప్రజలు, వాహనాలు తిరుగుతాయి. కిలోమీటరు పరిధిలో ఉన్న ఈ వంతెనపై మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ హయాంలో వంతెన రెండు వైపులా 150 వరకు సోలార్ లైట్లను ఎంపీ నిధులతో ఏర్పాటు చేశారు. కొంత కాలానికి ఆ లైట్లలోని బ్యాటరీలను దొంగలు అపహరించి అమ్ముకున్నారు. నిత్యం రాత్రి, పగలు అనే భేదం లేకుండా ప్రయాణాలు జరిగే ఈ వంతెనపై లైట్లు వెలగడం లేదని పలుమార్లు ప్రజలు పత్రికలు, పాలకుల దృష్టికి తెచ్చినా ఎవరూ కిమ్మనలేదు. వంతెన నిర్వహణను చూసే నేషనల్ హైవే సిబ్బంది కూడా వీటిపై నోరు మెదపడం లేదు. కొన్నిసార్లు ఈ వంతెనపై రాత్రి సమయంలో ప్రయాణికులపై కొందరు దుండగులు దౌర్జన్యం చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. మలికిపురం పోలీస్‌స్టేషన్‌లో కేసులు కూడా నమోదు చేశారు. కొందరు ఆకతాయిలు వంతెన ఫుట్‌పాత్‌లపై మందు తాగుతూ ప్రయాణికులను ఇబ్బందులు పెడుతూ ఉంటారు. ఇప్పటికైనా ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ఈ వంతెనపై లైట్లు ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ వంతెన గతంలో పలుచోట్ల గోతులు పడగా కొందరు వంతెనపై నిరసన దీక్షలు చేపట్టగా నేషనల్ హైవే సిబ్బంది గోతులను పూడ్చి మరమ్మతులు చేశారు. వంతెనకింది భాగంలో రావిచెట్ల ఊడలు కూడా వేలాడుతున్నట్టు ప్రయాణికులు తెలుపుతున్నారు. చీకటిలో పలువురు ఈ వంతెనపై నుంచి గోదావరిలో దూకిన సంఘటనలున్నాయి. ఈ వంతెనపై వెంటనే విద్యుద్దీపాలు వెలిగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఈకేవైసీ.. పూర్తయ్యేనా? 7

» రేషన్‌కార్డుల్లో సభ్యుల వివరాల నమోదుకు ఈ నెలాఖరుతో గడువు పూర్తి

» ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో లక్ష్యం 49లక్షల34వేలు

» ఇప్పటివరకు 45లక్షల24వేల మందికి పూర్తయిన నమోదు

» ఇంకా నమోదు కావాల్సినవారు 3లక్షల 23వేలమంది

20 వరకు అగ్నిమాపక సేవల వారోత్సవాలు

» కలెక్టర్ మహేష్‌కుమార్



అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన కలెక్టర్ మహేష్‌కుమార్ తదితరులు

అమలాపురంటౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఆపద సమయాల్లో ప్రజలప్రాణాలు, ఆస్తులను రక్షించడంలో అగ్నిమాపక సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ మహేష్‌కుమార్ అన్నారు. అగ్నిప్రమాదాల నివారణకు పౌరుల్లో అవగాహన పెంచే లక్ష్యంతో జిల్లాలో వారంరోజులపాటు ముఖ్యప్రదేశాల్లో జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక సేవలశాఖ ఆధ్వర్యంలో ర్యాలీలు, డెమోప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 14 నుంచి 20వరకు అగ్నిమాపకసేవలవారోత్సవాల నిర్వహణలోభాగంగా రూపొందించిన కరపత్రాలను సోమవారం కలెక్టర్ ఆవిష్కరించారు. అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వండి అనే ఇతివృత్తంతో వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. తొలుత అమలాపురం అగ్నిమాపక కేంద్రంలో స్టేషన్ అధికారి కేవీ మురళీకొండబాబు ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాల నివారణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందిని స్మరించుకుంటూ నివాళులర్పించారు. జిల్లా అగ్నిమాపక అధికారి ఎన్.పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరై స్మృతి పెరేడ్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో జేసీ టి.నిషాంతి, కొత్తపేట అగ్నిమాపక అధికారి పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

అముడా.. ఆర్థిక కష్టాలు



» అమలాపురం అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీ అభివృద్ధికి అడుగడుగునా అవరోధాలే

» విభజనలోనే వైసీపీ కుట్ర.. అదే కోనసీమకు శాపం

» ఇంకా రుడా పరిధిలోనే పలు ప్రాంతాలు

» మండపేట, రామచంద్రపురం మున్సిపాలిటీలు సహా 8మండలాలు అముడాలో కలపాలన్న డిమాండ్

» అముడా ప్రస్తుత ఆదాయం రూ.కోటి మాత్రమే

» జిల్లా పరిధి మొత్తాన్ని అముడాలో కలిపితేనే సమస్య పరిష్కారమవుతుందంటున్న ప్రజలు, ప్రజాప్రతినిధులు

(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

గత వైసీపీ ప్రభుత్వం ఏకపక్ష విధానాలకు ఏర్పాటు చేసిన అమలాపురం అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీ(అముడా)కు ఆర్థికంగా ముందడుగు వేయలేకపోతోంది. దీని కారణంగా ఆర్థికపరమైన కష్టాలతోపాటు అభివృద్ధి పరమైన అవరోధాలు అడుగడుగునా ఏర్పడుతున్నాయి. ఆదాయ వనరులకు గండిపడేలా అముడాను విభజించడంవల్ల ఆర్థికంగా గానీ, అభివృద్ధి పరంగా గానీ ముందడుగు పడడంలేదు. దీనివల్ల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అభివృద్ధికి శాపంగా మారుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అముడా విభజనలోనే వైసీపీ కుట్ర..

కోనసీమ జిల్లా మూడు రెవెన్యూ డివిజన్లు, 22 మండలాల పరిధితో విస్తరించి ఉంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాగా ఆవిర్భవించిన తర్వాత ప్రభుత్వం అముడాను ఏర్పాటు చేస్తూ అప్పట్లో ఉత్తర్వులిచ్చింది. జిల్లాలో మూడు మున్సిపాలిటీలు, ఒక నగరపంచాయతీ, 22మండలాల పరిధిలోఉన్న రెవెన్యూ గ్రామాలతో అముడాను ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఆదాయ వనరులు సమకూరే ప్రాంతాలను రాజకీయ లబ్ధి కోసం రాజమహేంద్రవరం అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీ(రుడా)లో కొన్నింటిని విలీనం చేయడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి గండి కొట్టింది. అప్పట్లో 11 మండలాల్లోని 120 రెవెన్యూ గ్రామాలతోపాటు అమలాపురం మున్సిపాలిటీ, ముమ్మిడివరం నగర పంచాయతీలతో నోటిఫై చేశారు. తర్వాత 359.91 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఆరు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాల అదనపు విస్తీర్ణాన్ని చేర్చింది. దీంతో అమలాపురం అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీ ఏరియా మొత్తం 1256.07 చదరపు మీటర్లతో ఏర్పడింది. కొన్ని కీలక ప్రాంతాలను విస్మరించడం, మరికొన్నింటిని రుడాలో కలపడం వంటి పరిణామాలతో అముడాకు ఆర్థిక కష్టాలు ప్రారంభమయ్యాయి.

అముడాలో లేని కీలక ప్రాంతాలు

అముడాతోపాటు రుడాలో కూడా మండపేట మున్సిపాల్టీ, రూరల్ మండల పరిధిలోని గ్రామాలు కొన్నింటికి గత వైసీపీ ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. రామచంద్రపురం పురపాలక సంఘంతోపాటు ఆలమూరు, ఆత్రేయపురం, కె.గంగవరం, కపిలేశ్వరపురం, మండపేట రూరల్, రావులపాలెం, రాయవరం మండలాల్లోని రెవెన్యూ గ్రామాలన్నింటినీ రాజకీయ లబ్ధికోసం రుడాలో అప్పట్లో విలీనం చేయడంవల్ల దానికి ఆదాయ వనరులు పెరిగాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం అంచనాలు వేస్తే రుడాకు రూ.50కోట్లు, పక్కనే ఉన్న కాకినాడ జిల్లాలోని కుడాకు రూ.40కోట్ల మేర నిధులు ఉండగా అముడాకు మాత్రం రూ.కోటి మాత్రమే ఆదాయం వచ్చేలా ప్రభుత్వ ఉత్తర్వులున్నాయి. ఎన్నో కీలక ప్రాంతాలతోపాటు లేఅవుట్లు, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన భవనాలు, రావులపాలెం, మండపేట, రామచంద్రపురంవంటి పట్టణాల్లో ఉండడంవల్ల రుడాకు అనూహ్యంగా ఆదాయం పెరిగే అవకాశం ఉందని పలువురు విశ్లేషిస్తున్నారు.మండపేటను వేటిలోను కలపకుండా మినహాయింపు ఇచ్చారు. ఇప్పటికే అముడా వైస్‌చైర్మన్ హోదాలో ఉన్న జేసీ టి.నిషాంతి గతేడాది నవంబరులో మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటుకు ఓ నివేదికను అందించారు. పర్యాటకపరంగా హోటళ్లు, ఆధ్యాత్మికంగా ఎన్నో కీలకమైన దేవాలయాలతోపాటు పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రాంతంగా ఉన్న కోనసీమ ప్రాంతాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి మాస్టర్ ప్లాన్ అమలుకు చర్యలు చేపడితే మరింత అభివృది చెందుతుందని ప్రజలు భావిస్తున్నారు. గతప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాన్ని సీ ఎం చంద్రబాబు ప్రభుత్వం పునః సమీక్షించి కోనసీమ జిల్లా అంతటినీ అముడా పరిధిలోకి తీసుకురావాలని, అప్పుడే జిల్లా అభివృద్ధిపరంగా ముందుకు వెళ్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

కోనసీమ జిల్లాను అముడాగా గుర్తించాలి

-అల్లాడ స్వామినాయుడు, అముడా చైర్మన్



అముడా పరిధిలోకి వచ్చే ఆదాయ వనరులు లభ్యమయ్యే కొన్ని కీలక ప్రాంతాలను రుడాలో చేర్చారు.దీంతో అముడాకు ఆదాయం గణనీయంగా తగ్గింది. కోనసీమ జిల్లా మొత్తాన్ని అముడా పరిధిలోకి తీసుకువచ్చి మాస్టర్ ప్లాన్ అములుచేస్తే ఈ ప్రాంతం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుంది. ఇప్పటికే జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలంతా విలీన ప్రతిపాదనలకు లెటర్లు కూడా ఇచ్చారు.

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

భావోద్వేగాలు నిండిన చిత్రం



- ప్రదీప్ చిలుకూరి

'రాజా చెయ్యివేస్తే' ఫేమ్ ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. కల్యాణ్ రామ్ కథానాయకుడిగా నటించారు. ఎన్టీఆర్ ఆర్ట్స్ బేనర్‌పై అశోక్‌వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈనెల 18న సినిమా విడుదలవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు దర్శకుడు ప్రదీప్ చిలుకూరి. "కల్యాణ్‌రామ్‌తో ఓ మాస్ సినిమా చేద్దామని ఆలోచిస్తున్న సమయంలో ఓ ఆసక్తికరమైన ఐడియా పుట్టింది. వెంటనే ఆ లైన్‌ను కల్యాణ్‌రామ్‌కు చెబితే, ఆయనకు నచ్చింది. కానీ, అందులో తల్లి పాత్రలో విజయశాంతి నటిస్తేనే ముందుకు వెళ్దామని చెప్పారు. విజయశాంతికి కూడా తన పాత్ర నచ్చడంతో అంగీకరించారు. ఈ సినిమాలో క్లైమాక్స్ కీలకం. ఓ తల్లి కోసం తనయుడు ఏం చేసినా తక్కువే అని చూపించే పతాక సన్నివేశాలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి. 'అమిగోస్', 'డెవిల్' లాంటి ప్రయోగాత్మక చిత్రాలు చేసిన తర్వాత కల్యాణ్‌రామ్ చేసిన పూర్తి స్థాయి యాక్షన్ చిత్రమిది. భావోద్వేగాలు, అద్భుతమైన పోరాట ఘట్టాలు గల ఈ సినిమా మాస్ ఆడియెన్స్‌తో పాటు కుటుంబ ప్రేక్షకులకూ నచ్చుతుంది. కల్యాణ్‌రామ్, విజయశాంతి మధ్య వచ్చే సన్నివేశాలు, సంభాషణలు, సంగీతం ఈ సినిమాకు ప్రధానాకర్షణ. తప్పకుండా విజయం సాధిస్తుంది" అని చెప్పారు.

సరికొత్త అనుభూతినిస్తుంది



- సంపత్‌నంది

దర్శకుడు సంపత్‌నంది దర్శకత్వ పర్యవేక్షణలో తెరకెక్కిన చిత్రం 'ఓదెల 2'. 2022లో విడుదలై ఘన విజయం సాధించిన 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి ఇది సీక్వెల్. ఈ చిత్రానికి సంపత్‌నంది కథను అందించి సమర్పకుడిగా వ్యవహరించారు. అశోక్ తేజ దర్శకత్వంలో మధు నిర్మించారు. ఈ నెల 17న సినిమా విడుదలవుతున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు సంపత్‌నంది. "ఈ సినిమా మొదటి భాగం తీస్తున్నప్పుడు పార్ట్ 2 గురించి ఆలోచించలేదు. కానీ చివరలో లీడ్ అయితే ఇచ్చాం. మొదటి భాగంలో హెబ్బా క్యారెక్టర్ సినిమాకే ప్లస్ అయ్యింది. అందుకే ఇందులో దుష్టశక్తితో పోరాడేందుకు ఓ బలమైన ఫీమేల్ క్యారెక్టర్ ఉంటే బాగుంటుందనిపించి తమన్నా పాత్రను సృష్టించాం. ఓ ఆత్మకు, సూపర్ నేచురల్ పవర్స్‌కు మధ్య జరిగే ఆసక్తికరమైన పోరు ఈ సినిమా కథాంశం. ప్రేక్షకులకు సరికొత్త విజువల్ అనుభూతిని పంచుతుంది. ఈ కథను రాసేందుకు చాలా పరిశోధన చేశాం. శివశక్తి, నాగసాధువులుగా మారతారని, శివాలయాలను శుద్ధి చేస్తారని.. ఇలా ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. ఆ క్రమంలోనే ఈ సినిమాలో శక్తిమంతమైన నాగసాధు పాత్ర తయారైంది. తమన్నా ఇందులో తన లుక్ కోసం చాలా శ్రమించారు. సినిమాలో గ్రాఫిక్స్ పార్ట్ అధికంగా ఉంటుంది. ఆ విజువల్ ఎఫెక్ట్స్ ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచుతాయి. దర్శకుడు అశోక్ ప్రతిభావంతుడు. ఆయన మేకింగ్ అదిరిపోతుంది" అని చెప్పారు.

మరోసారి గెలిపిస్తారనే నమ్మకం ఉంది



నాని


నాని కథానాయకుడిగా 'హిట్' చిత్రాల ఫేమ్ శైలేష్ కొలను తెరకెక్కించిన చిత్రం 'హిట్ 3'. శ్రీనిధి శెట్టి కథానాయిక. వాల్‌పోస్టర్ సినిమా పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మే ఒకటిన చిత్రం విడుదలవుతోంది. ఇటీవలే విడుదలైన టీజర్, పాటలు సినిమాపై అంచనాలను తారస్థాయికి తీసుకెళ్లాయి. సోమవారం చిత్రట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాని మాట్లాడుతూ "ఈ మధ్య వస్తున్న సినిమాల ట్రైలర్‌లు ఆ సినిమాల విడుదలకు ఒక రోజో.. రెండు రోజుల ముందో వస్తున్నాయి. కానీ, ఒకప్పుడు ట్రైలర్‌లు సినిమా విడుదలకు 20 రోజుల ముందే విడుదల అయ్యేవి. అందుకే ఆ పాత రోజుల్ని గుర్తుచేయాలనే ట్రైలర్‌ను ముందుగానే విడుదల చేశాం. తెలుగు ప్రేక్షకులకు పరిచయం లేని ఓ సరికొత్త జానర్‌లో చేసిన చిత్రమిది. కొత్తగా ప్రయత్నించిన ప్రతీసారి ప్రేక్షకులు గెలిపించారు. మే ఒకటిన మరోసారి గెలిపిస్తారనే నమ్మకం ఉంది. నేను యాక్షన్ సినిమాలు చేయాలని కోరుకునే వాళ్లంతా ఆ రోజు థియేటర్లకు వచ్చేయండి. నేను లవ్‌స్టోరీలు, ఫీల్ గుడ్, కామెడీ, కుటుంబ చిత్రాలు చేయాలనుకునే వారు ఆ రోజు కాస్త జాగ్రత్తగా ఉండండి. సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది. బలమైన భావోద్వేగాలతో నిండిన యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులకు పూనకాలు తెప్పిస్తాయి" అని చెప్పారు. "సినిమా యూనిక్‌గా ఉంటుంది. నాని నటన ఈ సినిమాను మరో లెవెల్‌కు తీసుకెళ్తుంది. ప్రతీ సన్నివేశం విజిల్స్ కొట్టేలా ఉంటుంది. 'అర్జున్ సర్కార్' ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతాడు" అని దర్శకుడు శైలేష్ కొలను చెప్పారు.

బాలీవుడ్ చిత్రంలో పృథ్వీరాజ్



'ఎల్-2:ఎంపురాన్' చిత్రంతో దర్శకుడిగా విజయం సాధించారు మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్. ఇప్పుడు బాలీవుడ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారికంగా ప్రకటించారు. మేఘనా గుల్జార్ నిర్మించనున్న 'దైరా' అనే మూవీలో పృథ్వీరాజ్ శక్తిమంతమైన పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనాకపూర్‌ని ఎంపిక చేశారు. ఈ సినిమా గురించి పృథ్వీరాజ్ మీడియాతో మాట్లాడుతూ 'స్క్రిప్ట్ వినగానే ఆసక్తిగా అనిపించింది. ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే పాత్ర నాది. నేను ఇండస్ట్రీకి వచ్చి 25 ఏళ్లు అయిన సందర్భంగా ఈ సినిమాలో నటిస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఈ ప్రాజెక్టుపై కరీనా కూడా ఆనందం వ్యక్తం చేశారు' అని చెప్పారు.

విజువల్ వండర్



'అమరన్'తో సూపర్‌హిట్ అందుకున్న తమిళ నటుడు శివకార్తీకేయన్ నటిస్తున్న చిత్రం 'మదరాసి'. ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో శ్రీలక్ష్మి మూవీస్ నిర్మిస్తోంది. రుక్మిణీ వసంత్ కథానాయిక. విద్యుత్ జామ్వాల్, బిజు మీనన్, షబీర్, విక్రాంత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా, ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేస్తూ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. సెప్టెంబరు 5న చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. విజువల్ వండర్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, సినిమాటోగ్రాఫర్: సుదీప్ ఎలామోన్, సంగీతం: దేవిశ్రీ ప్రసాద్.

పారితోషికాల్లో వ్యత్యాసం ఎందుకు?



ఇండస్ట్రీలో హీరో, హీరోయిన్ ఒకేలా కష్టపడుతున్నప్పుడు పారితోషికాల్లో వ్యత్యాసం ఎందుకని నటి సమంత ప్రశ్నించారు. కథానాయికలు ఈ విషయంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని అన్నారు. సినీ పరిశ్రమలో నెలకొన్న ఈ అసమానతలపై సమంత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'హీరో, హీరోయిన్ సమాన ప్రాతినిధ్యం ఉన్న పాత్రల్లో నటించినప్పటికీ పారితోషికం విషయంలో మాత్రం వ్యత్యాసం ఉంటోంది. పరిశ్రమలో నన్ను ఇబ్బందిపెట్టే విషయాల్లో ఇదొకటి. దీనిలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నా. గత పరిస్థితులను నేను మార్చలేను. మార్పు నాతోనే మొదలవ్వాలని నా సంస్థలో ఇలాంటి వ్యత్యాసం రాకుండా చూసుకుంటున్నాను' అని చెప్పారు.

ఏదో జరిగినే యెద లోపలా..



రాహుల్ విజయ్, నేహా పాండే జంటగా అశోక్‌రెడ్డి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఖేల్ ఖతమ్ దర్వాజ బంద్'. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై అర్జున్ దాస్యన్ నిర్మించారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా నుంచి 'ఏదో ఏదో..' అనే పాటను చిత్రబృందం సోమవారం విడుదల చేసింది. పూర్ణాచారి సాహిత్యానికి సురేశ్ బొబ్బిలి సంగీతం సమకూర్చారు. కార్తీక్, హరిణి ఆలపించారు. 'ఏదో ఏదో ఏదో జరిగెనే యెద లోపలా, ఏవో ఏవో కలలు విరిసెనే, నిన్నా మొన్నా లేదే..' అంటూ ఆకట్టుకునేలా సాగుతుంది పాట.

జాట్ దర్శకుడికి తమిళుల హెచ్చరిక



బాలీవుడ్ హీరో సన్నీ డియోల్ హీరోగా తెలుగు దర్శకుడు గోపిచంద్ మలినేని తెరకెక్కించిన చిత్రం 'జాట్'. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. ఇటీవలె విడుదలైన ఈ చిత్రాన్ని బహిష్కరించాలని కోరుతూ సోషల్ మీడియా 'ఎక్స్'లో 'బాయ్‌కాట్ మూవీ' హ్యాష్ ట్యాగ్ వైరల్ అవుతోంది. ఎల్‌టీటీఈని ఒక ఉగ్రవాద సంస్థగా ఈ సినిమాలో చిత్రీకరించారంటూ కొందరు తమిళులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులో అడుగుపెడితే దర్శకుడు గోపిచంద్ మలినేనికి తగిన బుద్ధి చెబుతామంటూ పోస్టులు పెడుతున్నారు. ఈ సినిమాలో ఎల్‌టీటీఈ పేరు ప్రస్తావించనప్పటికీ ఆ మార్క్ చూపుతూ సినిమా తీశారని కొందరు తమిళులు ఆరోపిస్తున్నారు.

తమిళ భాషకు డిజిటల్ మెమోరియల్



ప్రపంచ ప్రాచీన భాషగా గుర్తింపు పొందిన తమిళానికి మరింత గుర్తింపు తెచ్చేలా 'డిజిటల్ మెమోరియల్'ని రూపొందించనున్నట్టు సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహ్మాన్ వెల్లడించారు. తమిళ నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన సందేశాన్ని వెల్లడిస్తూ, 'ప్రపంచ స్థాయి భాషలలో పరిణామం చెందుతూ అత్యంత శక్తిమంతమైన భాషగా తమిళం గుర్తింపు పొందింది. తమిళ భాషను ప్రపంచవ్యాప్తం చేయడంలో తమిళ సంఘాల కృషి ముఖ్యమైనది. భాషను బలోపేతం చేయడంతో పాటు సవరణలు చేయడం ద్వారా దానిని సుసంపన్నం చేయడంలో ముఖ్యమైన పాత్రను పోషించాయి. వినూత్నమైన, అర్థవంతమైన మార్గాల్లో తమిళ భాషను తరువాతి తరానికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనకుంది. తమిళ సాహిత్యం, సంస్కృతులను డిజిటలీకరణ చేసేందుకు, తమిళ భాషకు మరింత గౌరవం కల్పించేలా తమిళ సాహిత్యాన్ని వివిధ రూపాల్లో ప్రదర్శించేందుకు ఏఆర్ఆర్ ఇమ్మర్సివ్ ఎంటర్‌టైన్మెంట్ (ఏఆర్ఆర్ స్టూడియో) కృషి చేస్తుంది. తమిళ గౌరవాన్ని డిజిటల్ రెండరింగ్‌గా తయారు చేసేపనిలో నిమగ్నమై ఉంది. ఇది తమిళ భాష భవిష్యత్‌కు ఒక గర్వకారణంగా నిలుస్తుందని భావిస్తున్నాం' అని రెహ్మాన్ పేర్కొన్నారు.

చెన్నై (ఆంధ్రజ్యోతి)

వేశ్య పాత్ర... రీ ఎంట్రీ!



శివాజీ, నవదీప్, బిందు మాధవి ప్రధాన పాత్రల్లో మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'దండోరా'. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై 'కలర్‌ఫొటో', 'బెదురులంక 2012' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన రవీంద్ర బెనర్జీ ముప్పానేని ఈ చిత్రానికి నిర్మాత. ఈ చిత్రం రెండో షెడ్యూల్ శరవేగంగా సాగుతోంది. 25 రోజులపాటు కొనసాగే చిత్రీకరణలో నటి బిందు మాధవి భాగమయ్యారు. చాలా కాలం తర్వాత బిందు మాధవి ఈ సినిమా ద్వారా రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ఆమె వేశ్య పాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

హైకోర్టు న్యాయమూర్తుల పూజలు



భీమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న జడ్జి మల్లికార్జునరావు దంపతులు

ద్రాక్షారామ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ, అన్నవరంలోని పలు ఆలయాల్లో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు సోమవారం పూజలు నిర్వహించారు. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామలోని భీమేశ్వరాలయాన్ని సోమవారం హైకోర్టు న్యాయమూర్తి టి.మల్లికార్జునరావు సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితుల ఆశీర్వచనం అందుకున్నారు. ముందుగా ఆలయ సహాయ కమిషనరు అల్లు వెంకట దుర్గాభవానీ న్యాయమూర్తి దంపతులకు స్వాగతం పలికారు.

సత్యదేవుడి సన్నిధిలో..

అన్నవరం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుడి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి కుటుంబసభ్యులతో స్వామిని దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ ఈవో వీర్ల సుబ్బారావు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనాలు అందజేయగా ఈవో స్వామివారి ప్రసాదం అందజేశారు.



సత్యదేవుడి దర్శనానంతరం జడ్జి వెంకట జ్యోతిర్మయి

ఇంటిల్లపాదికి ఆనందాన్ని పంచే..

అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి

సినీ హీరో ప్రదీప్ మాచిరాజు



అభిమానులతో మాట్లాడుతున్న హీరో ప్రదీప్

అమలాపురం టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి చిత్రం వేసవి సెలవుల్లో ఇంటిల్లపాదికి ఆనందాన్ని పంచుతుందని సినీ హీరో మాచిరాజు ప్రదీప్ పేర్కొన్నారు. తాను పుట్టిన ఊరులోనే ప్రేక్షకులతో కలిసి సినిమా చూడడం కొత్త అనుభూతిని ఇచ్చిందన్నారు. అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి చిత్రం ప్రదర్శిస్తున్న అమలాపురం శేఖర్ థియేటర్‌కు హీరో హీరోయిన్లు ప్రదీప్, దీపిక పిల్లి, దర్శకద్వయం నితిన్, భరత్‌ల బృందం సోమవారం రాత్రి వచ్చారు. ప్రేక్షకులతో కలిసి సినిమాను వీక్షించారు. తాను అమలాపురంలోనే పుట్టానని, ఇదే థియేటర్‌లో ఎందరో హీరోల సినిమాలను చూశానన్నారు. సినిమాను ఆదరించిన ప్రేకక్షకులకు కృతజ్ఞతలు తెలుపుకునేందుకు హైదరాబాద్ నుంచి వచ్చానని ప్రదీప్ మాచిరాజు చెప్పారు. కుటుంబ కథా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని ఈ చిత్రం ద్వారా మరోసారి రుజువు చేసినట్టు హీరోయిన్ దీపిక పేర్కొన్నారు.

నా ఆస్తి అమ్మైనా పేదరికాన్ని నిర్మూలిస్తా

అంబేడ్కర్ జయంతి సభలో కార్మిక శాఖ మంత్రి సుభాష్



కరప, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): తన ఆస్తిని అమ్మైనా పేదరికాన్ని నిర్మూలిస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కాకినాడ జిల్లా కాజులూరు మండలంలో సోమవారం జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన ఈ వ్యాఖ్య చేశారు. దీంతో అక్కడున్న నాయకులు చప్పట్లతో హర్షధ్వానాలు పలికారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ అంబేడ్కర్ కలను నెరవేర్చడానికి తన ఆస్తి అమ్మైనా రామచంద్రపురం నియోజకవర్గంలో ఒక్క పూరిగుడిసె లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ఇంటర్ సీఈసీలో లీలాశ్రావణికి

రాష్ట్రంలో ప్రథమం

నేడు సత్కరించనున్న మంత్రి లోకేశ్



ఆర్.లీలాశ్రావణి

బిక్కవోలు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా పందలపాక జడ్పీ హెచ్ఎస్ ప్లస్‌లో చదివిన ఆర్.లీలాశ్రావణి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిందని హెచ్ఎం చిర్ల శ్రీనివాసరెడ్డి సోమవారం తెలిపారు. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఆమె సీఈసీ గ్రూపులో 943 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. దీంతో పాటు ఆమె రాష్ట్రస్థాయిలో కూడా టాపర్‌గా నిలిచిందని పాఠశాల ఇంటర్ విద్యాశాఖ నుంచి మెసేజ్ వచ్చిందని ఆయన తెలిపారు. ఈమెను మంగళవారం అమరావతిలో జరిగే కార్యక్రమంలో విద్యాశాఖామంత్రి నారా లోకేశ్ సత్కరించనున్నారని హెచ్ఎం శ్రీనివాసరెడ్డి తెలిపారు.

నేటి నుంచి ఏపీఎస్పీ

రేంజ్-1 స్పోర్ట్స్ మీట్

కాకినాడ రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట పంచాయతీ పరిధిలోని ఏపీఎస్పీ 3వ బెటాలియన్ మైదానంలో ఏపీఎస్పీ రేంజ్-1 గేమ్స్, స్పోర్ట్స్ మీట్‌ను మంగళవారం నుంచి ఈ నెల 17వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కమాండెంట్ ఎం.నాగేంద్రరావు తెలిపారు. మంగళవారం ఉదయం 7.30గంటలకు ప్రారంభమవుతాయని ఈ క్రీడోత్సవంలో 4 బెటాలియన్లకు చెందిన సుమారు 300మంది పోలీస్ క్రీడాకారులు 29ఈవెంట్లలో పాల్గొంటారన్నారు. పోటీల ముగింపు కార్యక్రమంలో బెటాలియన్స్ ఐజీపీ బి.రాజకుమారి, డీఐజీ కె.ఫకీరప్ప ముఖ్య, గౌరవఅతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు.

ఎస్ఏ సీనియార్టీ జాబితాపై

అభ్యంతరాల స్వీకరణ

కాకినాడ రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఎస్జీటీల నుంచి స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ)ల పదోన్నతి, అదే విధంగా ఎస్ఏ నుంచి గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి సంబంధించిన సీనియార్టీ జాబితాలను రూపొందించామని కాకినాడ డీఈవో పి.రమేష్ తెలిపారు. ఈ జాబితాలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పాఠశాల విద్యాశాఖ డీడీడీ.డీఈఓఈజీ.బ్లాగ్‌స్పాట్ వెబ్‌సైట్, నోటీస్ బోర్డులలో మంగళవారం నుంచి అందుబాటులో ఉంటాయన్నారు. సంబంధిత జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే ఈనెల 17 సాయంత్రం 5గంటలలోపు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పాఠశాల విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలని డీఈవో సూచించారు.

ఫ్రమ్ ది ఎర్త్.. టూ ది స్కైస్ పుస్తకావిష్కరణ



కాకినాడ కలెక్టరేట్‌లో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యఅతిథులు

కలెక్టరేట్(కాకినాడ), ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): కాకినాడకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయిని ఈశ్వరమ్మ జీవిత చరిత్ర ఫ్రమ్ ఎర్త్ టూ స్కై.. పుస్తకావిష్కరణ కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జరిగింది. దీనికి రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు, రాష్ట్ర అకౌంటెంట్ ఆడిటర్ జనరల్ శాంతిప్రియ, ఈశ్వరమ్మ కుమారుడు మేఘాలయ రాష్ట్రానికి చెందిన సీనియర్ కలెక్టర్ సంపత్‌కుమార్, కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు, అమలాపురం మాజీ ఎంపీ బుచ్చి మహేశ్వరరావు, పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ నాగమణి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈశ్వరమ్మ దగ్గర విద్యనభ్యసించిన విద్యార్థులు ఆమెను ఘనంగా సత్కరించారు. అంబేడ్కర్ జయంతి రోజున ఈశ్వరమ్మ వంటి గొప్ప వ్యక్తుల జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించుకోవడం గొప్ప శుభపరిణామన్నారు. కార్యక్రమంలో ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులు మంగాకుమారి, ప్రకాష్, జమీమా, ప్రముఖ పారిశ్రామికవేత్త సత్యశ్రీ శాస్త్రి, మంజు తదితరులు పాల్గొన్నారు.

నేల నుంచి నింగికి..

ఇది ఓ విశ్రాంత ఉపాధ్యాయిని జీవిత గాథ

(కాకినాడ- ఆంధ్రజ్యోతి): ఓ మహిళ తన జీవితంలో ఎదుర్కొన్న ఆటుపోట్లు.. ఓ పక్క ఉద్యోగ ధర్మాన్ని.. కుటుంబ భారాన్ని మోస్తూ.. తన పిల్లలను ఎలా వృద్ధిలోకి తీసుకొచ్చింది.. ఉపాధ్యాయురాలిగా ఆమె అనుభవాలు.. నేర్చుకున్న, నేర్పిన పాఠాలు.. జీవితంలో తాను ఓ స్థాయికి రావడానికి తన తల్లిదండ్రులు అందించిన ప్రోత్సాహం.. రవాణా సౌకర్యాలు లేని సమయంలో కిలోమీటర్లు కొద్ది కాలినడకన నడిచిన రోజులు.. వసతి గృహాల్లో వందలాది మంది విద్యార్థుల మధ్య గడిపిన క్షణాలు.. ఇలా అనేక విశేషాలను వివరిస్తూ.. కాకినాడ జిల్లాకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు ఈశ్వరమ్మ రాసిన ఆత్మకథే.. ఫ్రం ది ఎర్త్.. టు ది స్కైస్ (నేల నుంచి నింగికి..).. తాను జీవితంలో ఉన్నత స్థానంలో నిలవడమే కాదు.. తన నలుగురి సంతానాన్ని ప్రయోజకులుగా చేశారు ఆమె. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పత్తిగొంది గ్రామంలో చక్రం, ఆదెమ్మ దంపతులకు 1944 ఆగస్టు 18న జన్మించిన ఈశ్వరమ్మ.. కాకినాడలో ఎస్ఎల్‌సీ పూర్తి చేశారు. 1959లో టీచర్ ట్రైనింగ్ పూర్తి చేశారు. అదే సమయంలో ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యంను వివాహం చేసుకున్నారు. ఈ దంపతులుకు నలుగురు కుమారులు. అందులో మూడో తనయుడు సంపత్‌కుమార్ సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రస్తుతం మేఘాలయ రాష్ట్రంలో హెల్త్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. కోడలు సత్యశ్రీ పారిశ్రామిక వేత్త, నాలుగో కుమారుడు ఈశ్వరశాస్త్రి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉద్యోగి, కోడలు జిల్లా మార్క్‌ఫెడ్ ఏడీ కావడం విశేషం.

అయ్యప్ప సన్నిధిలో విషు పండుగ



స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న దృశ్యం

శంఖవరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కేరళ నూతన సంవత్సర వేడుకైన విషు పండగను ఆంధ్రా శబరిమలై సన్నిదానంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కూసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి ఆధ్వర్యంలో వేకువజాము నుంచి పలు విశేషకరమైన హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవమూర్తులను ఊరేగించారు. పదునెట్టాంబడిపై స్వామివారిని తీసుకుని వచ్చి చక్రస్నానమాచరింపజేశారు. స్వామివారికి ముత్యాలతో అభిషేకాలు నిర్వహించి, భక్తులకు దర్శనాలు అందజేసారు. భారీస్థాయిలో హాజరైన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

పుదుచ్చేరి రాజ్‌నివాస్‌కు బాంబు బెదిరింపు

అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం

యానాం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ నివాసం, కార్యాలయం (రాజ్‌నివాస్)కు గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. సోమవారం గవర్నర్ కైలాస్‌నాథన్ పలు ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరయ్యారు. దీంతో గవర్నర్ సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై పెరియాకడై పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో బాంబ్ స్క్వాడ్ వచ్చి తనిఖీలు చేపట్టారు. ఎటువంటి బాంబు లేదని తేల్చారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈఫేక్ కాల్‌గా భావించారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు. గతంలో బెదిరింపులకు పాల్పడిన వ్యక్తే ఇప్పుడు బెదిరింపులకు పాల్పడినట్టు అనుమానిస్తున్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై

దశలవారీ పోరాటం

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై దశలవారీ పోరాటం సాగిస్తామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. సోమవారం రాజకీయ ప్రచార జాత ముగింపు సభ నిర్వహించారు. డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సభలో అక్కినేని వనజ మాట్లాడుతూ ప్రతి కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు రాజకీయ సైద్ధాంతిక అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి కార్మికులకు అన్యాయం చేస్తున్నదని విమర్శించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మే ప్రయత్నాలను అడ్డుకుంటామని అన్నారు. కేంద్రంలో నియంతృత్వ పాలన సాగిస్తున్న మోదీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవడం సిగ్గుచేటని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కూండ్రపు రాంబాబు, నగర కార్యదర్శి కొండలరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఈకే.. నాట్ ఓకే!

- ఉమ్మడి 'తూర్పు'లో నత్తనడకన ఈకేవైసీ నమోదు క్రతువు
- ఈ నెలాఖరుతో గడువు పూర్తి
- ఇప్పటివరకు 45.24 లక్షల మందికి పూర్తి
- ఇంకా నమోదు కావాల్సినవారు 3లక్షల 23వేలమంది
- సహకరించని సచివాలయాల సిబ్బంది, రేషన్‌డీలర్లు



కలెక్టరేట్(కాకినాడ), ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): రేషన్‌కార్డుల్లో ఉన్న సభ్యుల వివరాలను ఈకేవైసీలో నమోదు చేసే క్రతువు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నత్తనడకన సాగుతోంది. ఇటు రేషన్‌డీలర్లు, ఎండీయూ వాహనాల ఆపరేటర్లు, గ్రామ, వార్డు సచివాలయాల్లో సిబ్బంది సహకరించకపోవడంతో ఈ పోస్ ద్వారా నమోదు నెమ్మదించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లో రేషన్‌కార్డుల్లో 49లక్షల34వేలమంది సభ్యులు ఉన్నారు. వీరిలో ఇప్పటివరకు 45లక్షల 24వేల మంది వివరాలను ఈకేవైసీ చేశారు. ఇంకా 3 లక్షల23 వేలమంది రేషన్‌కార్డు సభ్యుల వివరాలను నమోదు చేయాల్సి ఉంది. రేషన్‌షాపు డీలర్లు, ఎండీయూ వాహనాల ఆపరేటర్లు, గ్రామవార్డు సచివాలయాల సిబ్బంది సహకరిం చకపోవడం వల్ల ప్రక్రియ నత్తనడకన సాగుతుంది. దీనిలో ఐదేళ్లలోపు చిన్నారులు, 80ఏళ్ల దాటిన వృద్ధులకు మినహాయింపు ఇచ్చారు. వీరి సంఖ్య 86700 మంది ఉన్నారు. దీంతో వీరి వివరాలను ఈకేవైసీ చేయనవసరం లేదు. ఈకేవైసీ ప్రక్రియను ఈనెల 30వ తేదీలోపు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో నమోదు జరగడం లేదు. గతనెల 11 నుంచి 31 వరకు తొలివిడత ఈకేవైసీ నమోదు జరిగింది. పెద్దఎత్తున నమోదు పెండింగ్ ఉండడంతో కేంద్రప్రభుత్వం ఈనెల 30వ తేదీ వరకు గడువు పెంచింది.

ప్రత్యేక ఆదేశాలు ఇవ్వాలి

ఈకేవైసీ నమోదు ప్రక్రియ వేగవంతం అయ్యేలా రేషన్‌డీలర్లు, ఎండీయూ వాహనాల ఆపరేటర్లకు, గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు ఆయా జిల్లాల జాయింట్ కలెక్టర్లు ప్రత్యేకంగా ఆదేశాలు ఇవ్వాల్సి ఉంది.

కాకినాడ జిల్లాలో..

జిల్లాలో 18 లక్షల 31వేలమంది రేషన్ కార్డు సభ్యుల వివరాలను ఈకేవైసీ చేయాల్సి ఉంది. వీరిలో ఇప్పటివరకు 16 లక్షల 64వేలమంది వివరాలు నమోదు చేశారు. ఇంకా లక్షా 36 వేలమంది వివరాలు నమోదు చేయాల్సి ఉంది. ఐదేళ్లలోపు చిన్నారులు, 80ఏళ్ల దాటిన వృద్ధులు 30 వేల మంది వివరాలు నమోదు చేసే అవసరంలేదు. వీరికి మినహాయింపు ఇచ్చారు.

తూర్పుగోదావరి జిల్లాలో..

ఈ జిల్లాలో 15లక్షల77వేలమంది రేషన్ కార్డులో సభ్యులు వివరాలు ఈకేవైసీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 14 లక్షల 58వేల వివ రాలు నమోదు చేశారు. ఇంకా 92,620 మంది వివరాలు ఈకేవైసీ చేయాల్సిఉంది. రేషన్‌డీలర్లు, ఎండీయూ వాహనాల్లో ఆశించిన స్థాయిలో న మోదు జరగడంలేదని రేషన్‌దారులుంటున్నారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో..

ఈ జిల్లాలో 15లక్షల25వేలమంది రేషన్‌కార్డుల్లో సభ్యులు వివరాలను ఈకేవైసీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 14లక్షల వెయ్యిమంది వివరాలు నమోదయ్యాయి. ఇంకా 94వేలమంది వివరాలు పెండింగ్‌లో ఉన్నాయి.

గోదావరిలో స్నానానికి దిగి ఇద్దరు యువకుల గల్లంతు

- బయపడిన మరో యువకుడు
- గాలింపు చర్యలు చేపట్టిన పోలీసు, ఫైర్, రెవెన్యూ అధికారులు
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రి దుర్గేష్, ఆర్డీవో, డీఎస్పీ





ప్రకాష్‌కుమార్, హర్ష (ఫైల్‌ఫోటోలు)



గోదావరిలో యువకుల కోసం గాలిస్తున్న పోలీసులు



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి దుర్గేష్

కొవ్వూరు/, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం మద్దూరు లంక గ్రామంలోని చిగురులంక వద్ద గోదావరి నదిలో స్నానానికి దిగి ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. సోమవారం మధ్యాహ్నం సమయంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న ముగ్గురు యువకులైన నిడదవోలు చర్చిపేట నుంచి రత్నదీప్, మత్తి ప్రకాష్‌కుమార్ (15), రాజమహేంద్రవరానికి చెందిన గంధం హర్ష (18) మద్దూరులంక వద్ద బ్యారేజ్ దిగువన స్నానానికి దిగారు. నదీ లోతుగా ఉండడంతో ప్రమాదవశాత్తు మునిగిపోతుండగా అక్కడే ఉన్న నిడదవోలుకు చెందిన మరో ఆరుగురు యువకులు రక్షించే ప్రయత్నంచేశారు. వారిలో దివాకర్ అనే యువకుడు రత్నదీప్‌ను రక్షించాడు. మిగిలిన ఇద్దరు గల్లంతయ్యారు. సమాచారం తెలుసుకున్న పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఆర్డీవో డా.రాణి సుస్మిత, డీఎస్పీ జి.దేవ కుమార్, తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్, రూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానిక జాలర్లు, ఫైర్ సిబ్బందితో గోదావరిలో అర్ధరాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఎంతో భవిష్యత్ ఉన్న యువకులు ప్రమాదవశాత్తు నదిలో గల్లంతవ్వడం బాధాకరమన్నారు. తల్లితండ్రులను చూస్తుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. గల్లంతైనవారిని వెలికితీయడానికి కాకినాడ నుంచి ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను, గజ ఈతగాళ్లను రప్పిస్తున్నామన్నారు. సంఘటనా స్థలమంతా యువకుల తల్లితండ్రులు, బంధువుల రోదనలతో నిండిపోయింది.

ఉదయమంతా చలాకీగా తిరిగి.. మధ్యాహ్నానికి మాయమై...

నిడదవోలు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరు మండలం మద్దూరులంక వద్ద గోదావరిలో గల్లంతైన ఇద్దరిలో ఒకరు మత్తి ప్రకాష్‌కుమార్ (15) నిడదవోలు చర్చిపేటకు చెందినవాడు కావడంతో అక్కడ విషాదచాయలు అలుముకున్నాయి. ఇటీవల పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాశాడు. సోమవారం అంబేడ్కర్ జయంతి ఉత్సవాల అనంతరం స్నేహితులతో కలిసి మద్దూరులంకలో గోదావరి స్నానానికి వెళ్లి గల్లంతయ్యాడు. తల్లి ఉపాధి నిమిత్తం కువైట్ వెళ్లగా, తండ్రి ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఉదయం నుంచి తమతో ఎంతో చలాకీగా తిరిగిన ప్రకాష్‌కుమార్ గోదావరిలో గల్లంతయ్యాడని తెలిసి స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

ఇసుక లారీ బోల్తా

డ్రైవర్ మృతి
క్లీనర్‌కు తీవ్ర గాయాలు



చెట్టును ఢీకొని బోల్తాపడిన ఇసుక లారీ



లారీ కింద ఇరుక్కుని మృతిచెందిన శ్రీనివాసరావు



క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన క్లీనర్ పిల్లి శ్రీనివాసు

కరప, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాజులూరు మండలం జగన్నాధగిరి ప్రధాన రహదారిపై సోమవారం ఉదయం ఇసుక లారీ బోల్తాపడి డ్రైవర్ మృతిచెందగా క్లీనర్ తీవ్రంగా గాయపడ్డాడు. గొల్లపాలెం పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. కరప మండలం నడకుదురు గ్రామానికి చెందిన రావుల శ్రీనివాసరావుకు చెందిన లారీపై రామచంద్రపురం మండలం ద్రాక్షారామ శివారు వేగాయమ్మపేటకు చెందిన పిల్లి శ్రీనివాసు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వీరు తరచూ కోటిపల్లి, కపిలేశ్వరపురం ర్యాంపుల నుంచి కాకినాడ తదితర ప్రాంతాలకు ఇసుక తరలిస్తుంటారు. అయితే సోమవారం క్లీనర్ సెలవు పెట్టడంతో లారీ ఓనర్ రావుల శ్రీనివాసరావు(50) డ్రైవర్ పిల్లి శ్రీనివాసును పక్క సీటులో కూర్చోమని డ్రైవింగ్ తీసుకున్నాడు. ఇసుక లోడుతో జగన్నాధగిరి కెనాల్ రోడ్డుకు వచ్చేసరికి లారీ అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న భారీవృక్షాన్ని ఢీకొని బోల్తాపడింది. లారీ వేగానికి ఆ చెట్టు వేళ్లతో సహా కుప్పకూలిపోయింది. ఈ ప్రమాద ధాటికి ఇసుక లారీ ముక్కముక్కలుగా విరిగిపోయింది. ఈ ప్రమాదంలో రావుల శ్రీనివాసరావు లారీ కింద చిక్కుకుని అక్కడిక్కడే మృతిచెందగా పిల్లి శ్రీనివాసు తీవ్రంగా గాయపడి క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. స్థానికులు, పోలీసుల సాయంతో అతడ్ని బయటకు లాగి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్‌కుమార్ కేసు నమోదు చేసిదర్యాప్తుచేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



నాగేశ్వరరావు (ఫైల్)

రౌతులపూడి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షాక్‌తో కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం గిడజాం గ్రామానికి చెందిన య ర్రా నాగేశ్వరరావు(38) మృతిచెందాడు. వి వ రాల ప్రకారం.. కూలిపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నాగేశ్వరరావు రోజులాగే సోమవారం బిబి పట్నం శివారు పామ్‌ఆయిల్ తోటలోకి పనికి వెళ్లాడు. పామ్‌ఆయిల్ గెలలు కోసిన తరువాత అదే కత్తితో తాటాకు కోస్తుండగా 12 కేవీ విద్యుత్ వైర్ తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. నాగేశ్వరరావుకు భార్య, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. ఇద్దరు ఆడ పిల్లలతో ఎలా బతకాలి అంటూ భార్య గన్నమ్మ కన్నీరు మున్నీరు అయ్యింది. ఎస్ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుని ఏరియాసుపత్రికి తరలించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



అన్నవరం/గొల్లప్రోలు ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం మల్లవరం రై ల్వేగేటు సమీపంలో సోమవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైందని రైల్వే హెచ్‌సీ శ్యామ్ తెలిపారు. మృతదేహం వద్ద ఏఆనవాలు లేవని, సుమారు 45 ఏళ్ల ఉంటాయని... కుడి, ఎడమ చెయ్యి వద్ద పెద్ద టాటూ ఉన్నాయని పేర్కొన్నారు. మృతదేహాన్ని రైల్వే ఎస్ఐ శ్రీనివాసరావు ఆదేశాలతో తుని ప్రభుత్వాసుపత్రిలో భద్రపరిచామని, సంబంధీకులు ఎవరైనా ఉంటే తుని రైల్వే పోలీసులు, 9490619020కు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

గుట్టు రట్టు!

- కలుషితాహారం తిని 28 మందికి అస్వస్థత, 3 రోజులుగా జగ్గంపేటలో చికిత్స
- విషయం బయటకు తెలియజేయని అవంతి ప్రోజెన్ ఫుడ్స్ యాజమాన్యం
- బాధితుల వద్దకు వెళ్లిన కాకినాడ డీఎమ్‌హెచ్‌వో, ఫ్యాక్టరీలో తనిఖీలు



అవంతి పరిశ్రమలో తాగునీటిని పరిశీలిస్తున్న డీఎమ్‌హెచ్‌వో, అధికారులు



జగ్గంపేటలో చికిత్స పొందుతున్న బాధితులు

జగ్గంపేట/ఏలేశ్వరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి అవంతి ప్రోజెన్ ఫుడ్స్‌లో కలుషితాహారం తిని 28మంది అస్వస్థతకు గురయ్యారు. అయితే వారిని గత 3రోజుల క్రితమే జగ్గంపేట ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. అప్పటి నుంచి విషయం బయటకు పొక్కకుండా అవంతి యాజమాన్యం గుట్టుగా ఉంచింది. అయితే సోమవారం ఈ విషయం మీడియా ద్వారా బయటకు రావడంతో జగ్గంపేటలో ఆ ఆసుపత్రిని జిల్లా వైద్యశాఖాధికారి నరసింహనాయక్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సుమారు 25 నుంచి 30 మంది అస్వస్థతకు గురైనట్టు తెలిపారు. మైనర్ పాయిజన్‌గా కావడంతో ప్రమాదం తప్పిందని, ప్రస్తు తం ఎటువంటి ప్రమాదం లేదన్నారు. 15 మంది డిశ్చార్జి కాగా ప్రస్తుతం ఆసుపత్రిలో 12 మంది ప్రాథమిక చికిత్స పొందుతున్నారని తెలిపారు. వారి పరిస్థితి నిలకడగానే ఉందని ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. వారిని కూడా మంగళవారం లోపు డిశ్చార్జి చేసే అవకాశముందన్నారు. దీనిపై విచారణ చేపట్టి సమగ్ర నివేదిక ప్రభుత్వానికి అందిస్తామని వెల్లడించారు. అవంతి సీఫుడ్స్ పరిశ్రమ, క్యాంటీన్‌ను డీఎమ్ హెచ్‌వో, అధికారులు పరిశీలించారు. సుమారు 1000 మంది వరకు రోజూ క్యాంటీన్‌లో ఆహారం తింటారని తెలిసిందన్నారు. తాగునీరు పైపు లైన్‌కు సంబంధించి లీకేజీ గుర్తించినట్టు తెలిపారు. తాగునీరు తదితర అంశాల్లో స్వల్ప లోపాలు ఉన్నాయని, వీటిపై పరిశ్రమకు నోటీసులు అందజేస్తామన్నారు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు తహశీల్దార్, వైద్యులకు తెలపాలన్నారు. డీఎమ్ హెచ్‌వో వెంట అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీనివాస్, వైద్యాధికారి శ్రీలక్ష్మీ, టి.వీరన్న ఉన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, బస్వా ప్రసాద్, మైరాల కనకారావు కలిసి వివరాలు తెలుసుకున్నారు.

ఒక్కసారి లే కన్నా...

తల్లడిల్లిన తల్లి
బైక్ అదుపుతప్పి ఆటోను ఢీకొని కుమారుడి మృతి



సోమేశ్వరంలో కుమారుడి మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి నాగమణి

రాయవరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): బైక్‌పై వెళ్లిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో మృతదేహం వద్ద తల్లి ఒక్కసారి లేకన్నా అంటూ రోదించిన ఘటన కంటతడి పెట్టించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం సోమేశ్వరం శెట్టిబలిజపేట సమీప ప్రాంతానికి చెందిన దడ్డు సందీప్(16) సోమవారం గ్రామంలో తెలిసిన వ్యక్తి నుంచి బైక్ తీసుకుని మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బైక్‌పై బయటకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా సోమేశ్వరం శివారు పప్పుల మిల్లుకు సమీపంలోకి వచ్చేసరికి బైక్ అదుపు తప్పిపడిపోవడంతో పాటు రోడ్డుపై ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొని సందీప్ సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. సందీప్ స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివి ఇటీవల పదో తరగతి పరీక్షలు రాశాడు. ఈ సంఘటనతో సోమేశ్వరంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఒక్కగానొక్క కుమారుడి మృతితో తల్లి నాగమణి కన్నీరుమున్నీరుగా విలపించింది. సంఘటనా స్థలాన్ని రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్, సీఐ దొరరాజు, ఎస్ఐ సురేష్ బాబు పరిశీలించారు. సంఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

చీడిగలో చోరీ

23 గ్రాముల బంగారం, రూ.5వేలు నగదు అపహరణ

కాకినాడ రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం చీడిగలోని గుడాలవారి సత్రం రోడ్డులో గల సూరాడ నరేంద్ర ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి 23 గ్రాముల బంగారం, రూ.5వేలు నగదు అపహరించినట్టు ఇంద్రపాలెం ఎస్ఐ ఎ.వీరబాబు తెలిపారు. నరేంద్ర పాతర్లగడ్డలోని ఆక్వా కంపెనీలో పనిచేస్తాడు. ఈ నెల 12న మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి ప్రాంతంలోని తన అత్తవారింటికి వెళ్లి సోమవారం మధ్యాహ్నం తిరిగి వచ్చేసరికి తాళం కప్ప బద్దలు కొట్టి తలుపులు తెరచి ఉన్నాయి. దీంతో ఉలిక్కిపడి కంగారుగా ఇంటిని పరిశీలించగా బంగారం, నగదు అపహరించినట్టు గుర్తించి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అగ్నిప్రమాద రహిత సురక్షిత దేశం కోసం ఐక్యమవుదాం

ఫైర్ సర్వీసెస్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్



రాజమహేంద్రవరంలో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభిస్తున్న డీజీ మాదిరెడ్డి ప్రతాప్

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అగ్ని ప్రమాద రహిత సురక్షిత భారతదేశం కోసం ఐక్యమవుదామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ పేర్కొన్నారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఇన్నీసుపేట అగ్నిమాపక సేవల కేంద్రం వద్ద అగ్నిమాపక వారోత్సవాలను ఆయన పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. తొలుత బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ 14 నుంచి 20 వరకూ అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రం రాష్ట్రవ్యాప్తంగా 160 అగ్నిమాపక వాహనాలను మంజూరు చేసిందన్నారు. తూర్పుగోదావరిలో రాజమహేంద్రవరం రూరల్, దేవరపల్లిలో మోడల్ ఫైర్ స్టేషన్లు రానున్నాయని ఆయన తెలిపారు. అగ్నిమాపక సేవల శాఖ ప్రాంతీయ అధికారి ఇ.స్వామి మాట్లాడుతూ కొత్త అగ్నిమాపక కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.250కోట్లు కేటాయింపు చేయగా.. తొలి విడతగా రూ.153కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. గత ఆర్థిక ఏడాదిలో రీజియన్ పరిధిలో 2021 నుంచి మొత్తం 14,732 ఫైర్ కాల్స్ వచ్చాయన్నారు. రూ.550 కోట్ల ఆస్తినష్టం జరగ్గా, రూ.1,335 కోట్ల ఆస్తిని బుగ్గిపాలు కాకుండా కాపాడగలిగామని వివరించారు. అలాగే 410 మంది ప్రాణాలు కోల్పోగా 601 మందిని రక్షించామని చెప్పారు. కార్యక్రమంలో చీఫ్ ఫైర్ ఆఫీసర్ సీహెచ్ మార్టిన్ లూథర్ కింగ్, ఏడీఎఫ్‌వో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మోటార్‌సైకిళ్లు ఢీ: యువకుడి మృతి

మరో నలుగురికి గాయాలు

కొత్తపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ- కొనపాపపేట రోడ్డులో ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు.. అనకాపల్లి జిల్లా కొత్తకోట గ్రామానికి చెందిన ఎద్దు దుర్గాప్రసాద్(25) కెఎస్ఈజెడ్‌లో సంధ్య రొయ్యల శుద్ధి పరిశ్రమలో పనిచేస్తున్నాడు. తనతోపాటు పనిచేస్తున్న నవదీప్, నవీన్‌లతో కలిసి ఆదివారం రాత్రి మోటార్‌సైకిల్‌పై మెస్ నుంచి వస్తున్నారు. ఉప్పాడ వైపు నుంచి మో టార్ సైకిల్‌పై మరో ఇద్దరు వ్యక్తులు బీచ్‌రోడ్డులో కోనపాపపేట వైపు వెళ్తుండగా కెఎస్ఈజెడ్ సమీపంలో పరిశ్రమలకు వెళ్లే రోడ్డులో ప్రమా దవశాత్తూ ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో దుర్గాప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందగా నలు గురికి గాయాలయ్యాయి. వారిని కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్ఐ జీ.వెంకటేష్ తెలిపారు.

కొవ్వూరులో అదృశ్యం... హైదరాబాద్‌లో ప్రత్యక్షం...

అత్తింటి నుంచి వెళ్లిపోయిన మహిళ

కొవ్వూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసినట్టు కొవ్వూరు పట్టణ హెడ్ కానిస్టేబుల్ ఆర్.సాంబమూర్తి తెలిపారు. వివరాల ప్రకారం... కాకినాడ జిల్లా పెద్దాపురం శంకరయ్యపేటకు చెందిన వీరవాసరపు యేసురత్నం వేసవి సెలవుల నిమిత్తం కొవ్వూరు అత్తగారింటికి వచ్చింది. ఈ నెల 14వ తేదీ ఉదయం మూడు గంటల సమయంలో ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయింది. దీంతో చుట్టుపక్కల ఉన్న బంధువుల ఇళ్లకు వెళ్లి వెతికినా ఆచూకీ లభించకపోవడంతో అత్త వీరవాసరపు దుర్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, మహిళ హైదరాబాద్‌లో ఉన్నట్టు గుర్తించినట్టు సీఐ విశ్వం తెలిపారు.

పంట కాలువలను ఆక్రమిస్తే కేసులు నమోదు చేస్తాం

కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ హెచ్చరిక

కలెక్టరేట్(కాకినాడ), ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎవరైనా పంట కాలువలను పూడ్చినా, ఆక్రమించిన అటువంటి వారిపై కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ హెచ్చరించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గండేపల్లి మండలం నాయకంపల్లి వద్ద మర్రిపూడి చాగల్నాడు కాల్వను 500మీటర్ల పొడవున, 10మీటర్ల వెడల్పున పూడ్చి పంట పొలంగా మార్చుకుని దిగువన 5గ్రామాల్లోని 5వేల ఎకరాలకు నీటి సరఫరాకు అవరోధం కల్పించిన బిక్కిన సూర్యనారాయణ చౌదరి అనే వ్యక్తి పై క్రిమినల్ కేసు నమోదుకు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నాయకంపల్లి వెంకటాపురం, కోట పాడు, దొడ్డిగుంట, సింగంపల్లి, మర్రిపూడి గ్రామాల రైతుల ఫిర్యాదు ఆధారంగా చాగల్నాడు కాల్వను అక్రమంగా పంటపొలంగా మార్చుకున్న బిక్కిన సూర్యనారాయణ చౌదరిపై పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి గండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో శనివారం కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ బుక్ ఫైల్ చేశారు.

శివకోడు జాతీయ రహదారిపై స్కూటర్ దగ్ధం

రాజోలు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం శివకోడు 216 జాతీయ రహదారిపై సోమవారం షార్ట్ సర్క్యూట్ వల్ల స్కూటర్ దగ్ధమైందని రాజోలు ఎస్ఐ బి.రాజేష్‌కుమార్ తెలిపారు. వివరాల ప్రకారం.. మామిడికుదురు మండలం నగరం నుంచి తల్లి మాధవి కూతురితో మలికిపురం మండలం మేడిచర్లపాలేనికి సుజికీ యాక్సెస్ స్కూటర్‌పై వెళ్తుండగా శివకోడు జాతీయ రహదారిపై చింతలపల్లి బస్టాప్ వద్దకు వచ్చేసరికి స్కూటరుపై ముందు నిలుచున్న కూతురు కాలు కాలుతున్నట్టు చెప్పడంతో ఆగి చూసేసరికి ఒక్కసారి స్కూటర్ నుంచి మంటలు వ్యాపించి దగ్ధమైంది. వెంటనే స్థానికులు రాజోలు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపు చేశారు. ఎస్ఐ రాజేష్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.



స్కూటర్ నుంచి వస్తున్న మంటలను ఆర్పుతున్న స్థానికులు

పిడుగుపాటుకు 16 పశువుల మృతి



మేడిగట్టులో మృతిచెందిన పశువులు

ఎటపాక, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఎటపాక మండలం రాయనపేట పంచాయతీ పరిధి వలస గ్రామం మేడిగట్టులో చెట్టు కింద సేదతీరుతున్న పశువులపై ఆదివారం సాయంత్రం పిడుగుపడి ఆదివాసీ రైతులకు చెందిన 7 ఎద్దులు, 8 ఆవులు మృతి చెందాయి. స్థానిక వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి మృతి చెందిన పశువులను పరిశీలించారు. ఇదిలా ఉంటే కృష్ణవరం గ్రామంలో పిడుగుపాటుకు పద్దం కృష్ణకు చెందిన పశువు మృతి చెందింది.

కాలిన కొబ్బరిచెట్లు

అంతర్వేది, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా సఖినేటిపల్లి లూథరన్ హైస్కూలు వెనక కొబ్బరి తోటలో ఆదివారం రాత్రి అకాల వర్షానికి పిడుగు పడింది. దీంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. పిడుగు పాటుకు కొబ్బరిచెట్లు కాలిపోయాయి.

పేకాటరాయుళ్ల అరెస్టు

గండేపల్లి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామ శివారు పోలవరం గట్టుపై పేకాట ఆడుతున్నట్టువారిపై సోమవారం ఎస్ఐ యువి శివనాగబాబు, సిబ్బంది దాడి చేశారు. ఐదుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.10,400 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తిని గాయపర్చిన ఇద్దరిపై కేసు

కొవ్వూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిని కొట్టి గాయపర్చిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు కొవ్వూరు పట్టణ హెడ్ కానిస్టేబుల్ ఎం.సత్యనారాయణ తెలిపారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం... తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరు సావరంలో మట్టే విశ్వనాథం ఇంటి ముందు ఇసుకగుట్ట వేశాడు. దారిలో అడ్డంగా ఉందని అందరూ జారిపడుతున్నారని గ్రామానికి చెందిన ఈదర మురళీ అడిగాడు. దీంతో విశ్వనాథం, అతడి కుమారుడు రాజశేఖర్‌లు మురళీని కొట్టి గాయపర్చారు. గాయలైన మురళీని చికిత్స నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి సమాచారం మేరకు మురళీ ఫిర్యాదుతో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ ఎం సత్యనారాయణ తెలిపారు.

ఎస్ఐ కుటుంబసభ్యులకు హెల్త్ బాగోలేదంటూ..

కొత్త తరహా సైబర్ మోసాలు

గొల్లప్రోలు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు దిగుతున్నారు. ఎస్ఐ కుటుంబసభ్యులకు ఆరోగ్యం బాగోలేదు. డబ్బులు అత్యవసరం ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపండి అంటూ వారి నుంచి పలువురికి ఫోన్‌లు వస్తున్నాయి. కొందరు ఇది నిజమని నమ్మి వారికి డబ్బులు పంపుతున్నారు. ఇటువంటి సంఘటనలు ఇటీవల అధికం కావడంతో ఈ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా గొల్లప్రోలు ఎస్ఐ ఎన్.రామకృష్ణ సూచించారు. ఈ కాల్స్‌ను నమ్మవద్దని, ఎటువంటి సొమ్ములు ట్రాన్స్‌ఫర్ చేయవద్దని తెలిపారు. ఇలాంటి కాల్స్ వస్తే వెంటనే సమీపంలో పోలీస్‌స్టేషన్లకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

రమణక్కపేటలో అశ్లీల నృత్యాలు

కొత్తపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం రమణక్కపేటలో విజయజనార్ధన స్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి అమ్మాయిలతో అశ్లీల నృత్యాలు ప్రదర్శించారు. ఉత్సవాలను కూటమి నాయకుల సమక్షంలో నిర్వహించారు. భక్తి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉండగా అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేయడం పట్ల పలువురు గ్రామస్తులు కమిటీ నాయకుల వైఖరిని దుయ్యబట్టారు. దీనిపై పోలీసులు చర్యలు తీసుకోకుండా మౌనం దాల్చడం పట్ల పోలీసుల వైఖరిని పలువురు విమర్శించారు.

నూతన గద్దెకు శంకుస్థాపన

అమలాపురంటౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అమలాపురం కల్వకొలనువీధిలో వేంచేసి ఉన్న శ్రీ వేపచెట్టు కనకదుర్గమ్మ అమ్మవారికి నూతనంగా నిర్మించనున్న గద్దెకు సోమవారం ఆ ప్రాంత ఆడ పడుచులంతా కలిసి శంకుస్థాపన చేశారు. శతాబ్దాల చరిత్ర కలిగిన వేపచెట్టు అమ్మవారికి తాత్కాలిక గద్దెలోనే పూజలు నిర్వహిస్తున్నారు.

అగ్నిమాపక వారోత్సవం

ముమ్మిడివరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదాల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ముమ్మిడివరం అగ్నిమాపక కేంద్రం ఇన్‌చార్జి కేవీ మురళీకొండబాబు అన్నారు. సోమవారం ముమ్మిడివరం అగ్నిమాపక కేంద్రం వద్ద అగ్నిమాపక దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అగ్నిమాపక పతాకాన్ని ఆవిష్కరించారు.

బడుగువర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

- ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు
- ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకులు

అమలాపురం టౌన్/ రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): స్వయంకృషి, స్వీయ ప్రతిభతో ఎదిగిన ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల ఆశాజ్యోతిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని అమలాపురం పట్టణ పరిసర గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పలువురు నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. గడియార స్తంభం సెంటర్, నల్లవంతెన తదితర ప్రాంతాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే ఆనందరావుతో పాటు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, నాయకులు అధికారి జయవెంకటలక్ష్మి, తిక్కిరెడ్డి నేతాజీ, కర్రి దత్తుడు, వలవల శివరావు, బత్తుల సాయి, తహశీల్దార్ పలివెల అశోక్‌ప్రసాద్ తదితరులు నివాళులర్పించారు. గడియార స్తంభం సెంటర్‌లో దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో చైర్మన్ డీబీ లోక్ అధ్యక్షతన నిర్వహించిన సభలో కన్వీనర్ జంగా బాబూరావు, ఇసుకపట్ల రఘుబాబు, రేవు తిరుపతిరావు, డాక్టర్ ఎంఏకే భీమారావు, గెడ్డం సురేష్‌బాబు, ముత్తాబత్తుల శ్రీనివాస్, విప్పర్తి రమణ, నక్కా సంపత్‌కుమార్ పాల్గొన్నారు. ఎస్టీయూ జిల్లాశాఖ కార్యాలయంలో అధ్యక్షుడు పోతంశెట్టి దొరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సరిదే సత్యపల్లంరాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. నాయకులు ఎన్.సత్యనారాయణ, వాసంశెట్టి వెంకటేశ్వరరావు, కుంచే సిద్ధార్థప్రసాద్, నల్లా రామకృష్ణ, నందెపు శ్రీనివాస్ పాల్గొన్నారు. కిమ్స్ వైద్య కళాశాలలో జరిగిన జయంతి వేడుకల్లో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొలమూరి మోహన్‌బాబు మాట్లాడారు. డాక్టర్ బాబూజగ్జీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్, మాదిగల పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో మడికి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, కొరుకూరి కృపావరం, నవుండ్రు వాడపల్లి తదితరులు పాల్గొన్నారు. నడిపూడి కమ్యూనిటీ భవనం వద్ద విద్యుత్‌శాఖ ఎస్ఈ ఎస్.రాజబాబు, ఏడీఏ అన్నవరం తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మోకాటి నాగేశ్వరరావు, చాట్ల సత్యనారాయణ, కొడమంచిలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ అయితాబత్తులసుభాషిణి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పీసీసీ ఉపాధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్, కేకేసీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంటెద్దు బాబి, ఏలేశ్వరపు రాధాకృష్ణ, కుడుపూడి శ్రీనివాస్, షకీలా, పేరి శర్మ పాల్గొన్నారు. కోనసీమ జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. యూనియన్ జిల్లాశాఖ అధ్యక్షుడు వాసంశెట్టి సత్తిరాజు, కామిరెడ్డి చంద్రరావు, బొలిశెట్టి శంకర్, గుత్తుల రామకృష్ణ, మోకా శ్రీనివాసరావు పాల్గొన్నారు. బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు అరిగెల తేజ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు వెంకటసుబ్బారావు, దూరి రాజేష్, చిలకమర్రి కస్తూరి తదితరులు పాల్గొన్నారు. బండారులంక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పెనుమాల సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చింతా శంకరమూర్తి, మాడా మాధవి, పిచ్చిక శ్యామ్, జాన గణేష్, కూర్మా రాకేష్, బండి సుబ్బారావు, కొల్లి అంబేడ్కర్, బండి మణికంఠ, కాశిన ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో: కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో జిల్లాసాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ మాట్లాడారు. విద్యార్థులు తప్పనిసరిగా అంబేడ్కర్ జీవితాన్ని అధ్యయనం చేయాలన్నారు. అనంతరం జేసీ టి.నిషాంతి మాట్లాడారు.డీఆర్వో బీఎల్ఎన్ రాజకుమారి, కలెక్టరేట్ ఏవో కడలి కాశీవిశ్వేశ్వరరావు సాంఘిక సంక్షేమశాఖ జిల్లా అధికారిణి పి.జ్యోతిలక్ష్మీదేవి, దళిత సంఘాల నాయకులు డీబీ లోక్, జంగా బాబూరావు, ఇసుకపట్ల రఘుబాబు, ఎంఏకే భీమారావు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో..

జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్పీ బి.కృష్ణారావు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏవీఆర్ పీబీ ప్రసాద్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ బాటలో పయనించాలి

మామిడికుదురు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ సూచించిన బాటలో ప్రతీ ఒక్కరూ పయనించాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కోరారు. మామిడికుదురు బస్టాండు కూడలిలో గల అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలువేసి నివాళులర్పించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కె.వనజాకుమారి, జడ్పీటీసీ కసిరెడ్డి అంజిబాబులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మగటపల్లిలో అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలను జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు ఆవిష్కరించారు. ఈవిగ్రహాలను ఆయనే బహూకరించారు. పాశర్లపూడిలో వైసీపీ పి.గన్నవరం కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. మామిడికుదురులో ఉద్యోగ సంఘాల సభ్యులు, కాంగ్రెస్, బీజేపీ నాయకులు అంబేడ్కర్‌కు ఘన నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కూటమి, కాంగ్రెస్, వైసీపీ నాయకులు, ఉద్యోగ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు నివాళులు

అంబాజీపేట, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. అంబాజీపేట సెంటర్, స్థానిక బస్టాండ్ వద్ద అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు నాయకులు కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. మండలంలోని అంబేడ్కర్ విగ్రహాల వద్ద ఆయాగ్రామాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబాజీపేట, పుల్లేటికుర్రు, గంగలకుర్రు,కె.పెదపూడి గ్రామాల్లో అంబేడ్కర్ యువజన సంఘాల ఆధ్వ ర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెం కటేశ్వరరావు, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, బొం తు పెదబాబు, డీవీవీ సత్యనారాయణ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు, నాగవరపు నాగరాజు, పులిదిండి సత్యనారాయణ, నెల్లి వెంకటరమణ, సర్పంచ్ జల్లి బాలరాజు, నాగవరపు అన్నవరం, మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, సీఐ ఆర్.భీమరాజు తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

అంబేడ్కర్ జయంతి

కాట్రేనికోన, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): కాట్రేనికోన పంచాయతీలో సర్పంచ్ గంటి వెంకటసుధాకర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. కందికుప్ప, పల్లంకుర్రు, చెయ్యేరు పంచాయతీల్లో సర్పంచ్‌లు చల్లగల వెంకటలక్ష్మీఅప్పారావు, నాతి అలివేణిసత్యనారాయణ, చెల్లి సురేష్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సునీల్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎస్వీ చలం, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అవినాష్, విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏఈ మానేపల్లి శ్రీనివాసరావు, కాట్రేనికోన, పల్లంకుర్రు పీహెచ్‌సీల్లో వైద్యాధికారులు నీలిమ, స్వాతి, చెయ్యేరులో బీజేపీ అధ్యక్షుడు మట్టా సూరిబాబు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో ప్రవీణ్, కాట్రేనికోన గేట్‌సెంటర్‌లో జడ్పీటీసీ నేల కిశోర్‌కుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, వైసీపీ మండల కన్వీనర్ నల్లా నరసింహమూర్తి, చెయ్యేరులో టీడీపీ మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు, కందికుప్పలో ఆకాశం శ్రీను, ఏడిద సుబ్బి, పల్లంకుర్రులో ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, బలుసుతిప్పలో మల్లాడి ఏడుకొండలు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.




అమలాపురం: ఎమ్మెల్యే ఆనందరావు తదితరుల నివాళి, మామిడికుదురు: ఎమ్మెల్యే గిడ్డి తదితరుల నివాళి

ప్రపంచ దేశాలకు అంబేడ్కర్ దిక్సూచి

ముమ్మిడివరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ దేశాలకే అంబేడ్కర్ ఒక దిక్సూచి అని, ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయడమే అంబేడ్కర్‌కు నిజమైన నివాళులర్పించడమని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి గోపీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కేక్‌ను కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పోలమ్మచెరువుగట్టున ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వారు పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, నాయకులు పొద్దోకు నారాయణరావు, దాట్ల పృథ్విరాజ్, గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, దొమ్మేటి రమణకుమార్, ములపర్తి బాలకృష్ణ, కట్టా సత్తిబాబు, మాదాల బుజ్జి, విళ్ల వీరాస్వామినాయుడు చిక్కాల అంజిబాబు, మిమ్మితి చిరంజీవి, కుంచనపల్లి నారాయణరావు, యాళ్ల ఉదయ్, నిమ్మకాయల విస్సు, గోదశి వ ఉండరీష్, కాశి లాజర్, జనిపల్లి సత్యనారాయణ, మెండి కమల, వాసంశెట్టి అమ్మాజీ, కుడుపూడి మల్లేశ్వరి, పెదపూడి రుక్మిణి, ముమ్మిడివరపు వరలక్ష్మి, సత్తి నూకరాజు, కటికదల నాని, మట్ట సత్తిబాబు, తొత్తరమూడి జ్యోతిబాబుతో పాటు పలువురు పాల్గొన్నారు. అలాగే వైసీపీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయం, పోలమ్మచెరువుగట్టు, అనాతవరం, బొండాయికోడు వద్ద జరిగిన జయంతి కార్యక్రమంలో పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, జడ్పీటీసీ కుడుపూడి శంకరరావు, వేటుకూరి బోసురాజు, రెడ్డి శ్రీమన్నారాయణ, సరిపెల్ల రామకృష్ణంరాజు, బడుగు శ్రీవాణి, దాసరి శ్రీను, దొమ్మేటి అప్పారావు, చింతా నాగమునీంద్రరావు పాల్గొన్నారు. అలాగే నగర పంచాయతీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, వేటుకూరి బోసురాజు, సరిపల్లి రామకృష్ణంరాజు, బడుగు శ్రీవాణి, కోనా శ్రీనివాసరావు, బొర్రా విష్ణు, గణేశుల బ్రహ్మానందం, హెల్త్ అసిస్టెంట్ జేఎస్ఎన్ రాజు, ఏఈ కె.శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్లు వి.భాస్కరరావు, కె.రవిశంకర్, కె.లక్ష్మీనారాయణ, వి.శ్రీనివాస్, టీఎంసీ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు. ఏపీ టీచర్స్ ఫెడరేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఎన్ మునేశ్వరరావు, యు.వెంకట్రావు, జీవీవీ సత్యనారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఎస్వీ రమణ, ఎం.రాజశేఖర్, కె.వెంకటేశ్వరరావు, మడికి నాగభూషణం, ఎన్.సత్యనారాయణలతో పాటు పలువురు పాల్గొని నివాళులర్పించారు.

షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మట్టా శ్రీనివాసరావు, బొజ్జా రమణశ్రీ, కాశి వెంకటాచార్య, జనిపల్లి బాలకృష్ణ, కాశి జగ్జీవన్‌రాం, జె.సత్యనారాయణ, పి.డేనియల్, నక్కా శ్రీనివాస్, కాశి అప్పారావు, ఎన్.అబ్బులుతో పాటు పలువురు పాల్గొని నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కోలా గంగాభవానీ, ఎంపీడీవో తాడి శ్రీవెంకటాచార్య, ఏవో బీహెచ్ తులసీకృష్ణ, ఈవోపీఆర్డీ సీహెచ్ కల్యాణి పాల్గొని నివాళులర్పించారు.

ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ నివాళి

అయినవిల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. సోమవారం ముక్తేశ్వరం సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాకర శ్రీనివాస్, మద్దాల సుబ్బారావు, వారా లక్ష్మీనారాయణ, చిట్టూరి శ్రీనివాస్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కాకర శ్రీనివాస్, మోత వెంకటేశ్వరరావు, మాగాపు ఈశ్వరరావు, పంబల సరస్వతీరావు తదితరులు పాల్గొన్నారు. మండలంలో వాడవాడలా అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

మలికిపురం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంత్యుత్సవాలను మలికిపురం మండలంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధనకు యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. గొల్లపాలెంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మలికిపురం పూలే-అంబేడ్కర్ భవనంలో, భూపతివారిపేట, చింతలమోరి పోడుతోటలో, కేశనపల్లిలో, దిండిలో జరిగిన అంబేడ్కర్ జయంత్యుత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.చింతలమోరిలో జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో సెంట్రల్ డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ముప్పర్తి నాని, చాగంటి స్వామి, అడబాల యుగంధర్, దిరిశాల బాలాజీ, ఎంపీపీ ఎంవీ సత్యవాణి, గొనిపాటి రాజు, గెడ్డం సింహ, జంపన సత్యనారాయణరాజు, పినిశెట్టి బుజ్జి, వెంకటరామరాజు, బందెల పద్మ రావూరి నాగు, ముదునూరి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

ఎంపీ హరీష్, ఎమ్మెల్యే దాట్ల నివాళి

ఐ.పోలవరం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఎదుర్లంక బ్రిడ్జి వద్ద, పాతయింజరంలో అంబేడ్కర్ విగ్రహాలకు అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని గ్రామగ్రామాన అంబేడ్కర్ జయంతిని జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఎంపీపీ మోర్త మిరియంరాణిజ్యోతి, దాట్ల పృథ్వీరాజు, సాగిరాజు సూరిబాబురాజు, ముదునూరి వాసురాజు, చేయ్యేటి శ్రీనుబాబు, పేరాబత్తుల వెంకటరమణ పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి

ఉప్పలగుప్తం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతిని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఉప్పలగుప్తం బాలయోగి పార్కు, గొల్లవిల్లి సెంటర్, భీమనపల్లి, పెద్దూరుల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళి అర్పించారు. ఆయాకార్యక్రమాల్లో కూటమి నాయకులు అరిగెల నానాజీ, దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, చీకట్ల ఏసు, రవణం మధు, పెయ్యల దుర్గారావు, ఎంపీపీ దంగేటి వీరఅచ్యుతజానకీరాంబాబు, జడ్పీటీసీ గెడ్డం సంపదరావు, సర్పంచ్‌లు పెయ్యల రాజ్‌కుమార్, సలాది ఊర్మిళాసతీష్, జిన్నూరి వెంకటేశ్వరరావు, చిక్కం పెదబాబు, నల్లా బాబండి, కుంచే చిట్టికుమారిచిన్ని, గుద్దటి మహాలక్ష్మీనాగరాజు, బద్రి బాబ్జి, జొన్నాడ శ్రీదుర్గాచిన్ని, వాకపల్లి ఈశ్వరిసత్యనారాయణ, కుంచే బుల్లియ్య, ఇసుకపట్ల జయమణిరఘుబాబు, జోగి రాజేశ్వరీరాజా, ఉప్పలగుప్తం నీటిపంపిణీ సంఘం అధ్యక్షుడు దంగేటి చిట్టిబాబు, నీటి సంఘాల అధ్యక్షులు నల్లా సత్యనారాయణ, మోటూరి రవికుమార్, ఆకుల వెంకటరమణ, గుత్తుల శ్రీనివాస్, జనసేన నాయకులు ఆకుల సూర్యనారాయణమూర్తి, ఇసుకపట్ల రఘుబాబు, ఆకుల బుజ్జి, చిక్కం సూర్యమోహన్, సలాది నాగరాజు, మంచెం బాలకృష్ణ, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, గుత్తాల సుభాష్ చంద్రరావు, సాకా రాంబాబు, ఎంపీడీవో పీఆర్పీ రాజ్‌కుమార్, తహసీల్దార్ వాసా శామ్యూల్ దివాకర్, ఎస్ఐ సీహెచ్ రాజేష్, ట్రాన్స్‌కో ఏఈ శ్రీహరి, వైద్యాధికారులు లంకే నాగార్జున, లోవసుధ, వ్యవసాయాధికారి జీ.కుమార్‌బాబు, ఎంపీటీసీలు వంగా గిరిజానాగకుమారి, దేశంశెట్టి నాగరత్నకుమారి, చిక్కం త్రినాధ,దోనిపాటి బాలమ్మతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. భీమనపల్లి జడ్పీ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో అరవ నాయుడు, రాయి వెంకటేశ్వరరావు, పీడీ కామన మధు పాల్గొన్నారు.

యుగ పురుషుడు

రాజోలు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యుగ పురుషుడు అని దళిత చైతన్యవేదిక నాయకులు అన్నారు. సోమవారం తాటిపాకలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంత్యుత్సవాలను దళిత చైతన్యవేదిక నాయకులు ఘనంగా నిర్వహించారు. తాటిపాక సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా దళిత చైతన్యవేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, వైఎస్ఎంపీపీ పొలమూరి శ్యామ్‌బాబు, విప్పర్తి సాయిబాబు మాట్లాడారు. కార్యక్రమంలో చిలకపాటి శ్రీధర్, లిఖితపూడి బుజ్జి, బొడ్డపల్లి పుల్లయ్య, చిత్రపు కిశోర్‌చెన్నారెడ్డి పాల్గొన్నారు. రాజోలు బార్ అసోసియేషన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి సీనియర్ సివిల్ జడ్జి ప్రమీలారాణి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పొన్నాడ సూర్యారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అయ్యప్పనాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు. పొన్నమండలంలో అంబేడ్కర్ విగ్రహానికి గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆకుమర్తి పెద్దిరాజు, సిర్రా అశోక్‌కుమార్, పెదపూడి ఆనంద్‌కుమార్, బాలం రాజేష్ పాల్గొన్నారు.

మల్లాడి, ఎమ్మెల్యే నివాళి

యానాం, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి):డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు యానాంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్, అంబేడ్కర్ విజ్ఞాన్ భవన్, పలు గ్రామాల్లో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పరిపాలనాధికారి మునిస్వామి, ఎన్ఆర్ కాంగ్రెస్ యానాం శాఖ అధ్యక్షుడు మలాడి శామ్యూల్, బీజేపీ యానాం శాఖ అధ్యక్షుడు కనకాల రాజు, కాంగ్రెస్ పార్టీ యానాం శాఖ అధ్యక్షుడు ఆర్ధాని దినేష్ తదితర నాయకులు అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. యానాం అంబేడ్కర్ సంక్షేమ సంఘం, ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు చోట్ల అంబేడ్కర్ విగ్రహాలకు నాయకులు సభ్యులు పూలమాలలువేసి నివాళులర్పించారు. యానాం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం స్థానిక పాత బస్టాంట్‌లోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి సభను నిర్వహించారు. వివిధ స్థాయిలో ఉన్న ఉద్యోగస్తులను, విశ్రాంతి ఉద్యోగస్తులను సత్కరించారు.

ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ నివాళి

అంతర్వేది, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండలంలో పదహారు గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. సఖినేటిపల్లి మూడు తూములు, సఖినేటిపల్లి, అంతర్వేది దేవస్థానం ఖాన్‌సాబ్‌పేట తదితర గ్రామాల్లో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అంతర్వేది సైకిల్‌షాపు సెంటర్, కాల్వమొగసెంటర్, మోరి, మోరిపోడు తదితర గ్రామాల్లో ఆయా పార్టీల నాయకులు, గ్రామపెద్దలు అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించి అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెదకాపు, దిరిశాల బాలాజీ, ముప్పర్తి నాని, పినిశెట్టి బుజ్జి, ఆకన బాబ్జినాయుడు, రావూరి నాగు, బందెల పద్మ, గెద్దం సింహ, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

అందరివాడు

పి.గన్నవరం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరివాడని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి.గన్నవరం త్రీరోడ్ సెంటర్‌లో అంబేడ్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కోట రాజేంద్రవరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించినఅంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. అనంతరం యన్నాబత్తుల వెంకటేశ్వరరావును సన్మానించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పి.శ్రీవల్లి ఆధ్వర్యంలో, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి ఆధ్వర్యంలో, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ బి.శివకృష్ణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. అక్విడెక్టు వద్ద జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పి.గన్నవరంలో నాగాబత్తులవారిపేట, మండలంలో ప్రతీ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాలు వద్ద స్థానిక నాయకులు, అభిమానులు నివాళులర్పించారు. ఆయాకార్యక్రమాల్లో ఎంపీపీ గని శెట్టి నాగలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వ రిదేవి, సర్పంచ్ బొండాడ నాగమణి, ఎంపీటీసీ పులపర్తి వెంకటలక్ష్మి, నక్కా వెంకటేశ్వరరావు, సంసాని పెద్దిరాజు, గన్నవరపు శ్రీనివాసరావు, సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, కోట విజయ భాస్కర్, అంబేడ్కర్ ఉత్సవకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆశాజ్యోతి అంబేడ్కర్

అల్లవరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): గోడిలో అంబేడ్కర్ విగ్రహానికి క్షత్రియ కార్పొరేషన్ డెందుకూరి సత్తిబాబురాజు, సర్పంచ్ తోట శ్రీదేవి నరసింహారావు పూలమాలలువేసి నివాళులర్పించారు. గోడిలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ క్యాంపు కార్యాలయం వద్ద, అల్లవరం మండ పరిషత్ వద్ద ఎంపీపీ యిళ్ల శేషగిరిరావు, జడ్పీటీసీ కొనుకు గౌతమీ, వైస్ ఎంపీపీ వడ్డి గంగలు పూలమాలలవేసి నివాళులర్పించారు. గోడి బాలికల గురుకుల కళాశాలలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత కత్తుల ఆనందరావు రూ.25వేలు విలువైన సౌండ్ సిస్టమ్‌ను అందజేశారు. జంగా శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎస్.కిరణ్మయి పాల్గొన్నారు. దేవగుప్తం, గూడాల, గోడిలంక, బోడసకుర్రు, కొమరగిరిపట్నం గ్రామాల్లో సర్పంచ్‌లు సాధనాల వెంకట్రావు, దాకారపు చిరంజీవి, ఆర్.పవిత్రాలక్ష్మీపతిరాజు, రొక్కాల విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ పోతుల నాగరాజు, నాతి శ్రీనివాసరావులు అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అల్లవరం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏఈ బి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి జరిగింది.




ఐ.పోలవరం: ఎమ్మెల్యే దాట్ల నివాళి, మలికిపురం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవవరప్రసాద్


హోరాహోరీగా జిల్లాస్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్

అమలాపురం రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): సమనస ఢిల్లీ పబ్లిక్ స్కూలులో జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 250మందికి పైగా చెస్ క్రీడాకారులు ఉత్సాహంగా ఈపోటీల్లో పాల్గొన్నారు. టోర్నమెంట్‌లో విజయం కోసం హోరాహోరీగా తలపడ్డారు. ఓపెన్ విభాగంలో బండారు నానిబాబు మొదటిస్థానం సాధించి రూ.4వేలు నగదు బహుమతి, ట్రోఫీని దక్కించుకున్నారు. డి.సాత్విక్ ద్వితీయస్థానం సాధించి రూ.3వేలు, టి.సాయివెంకటేష్ తృతీయస్థానం సాధించి రూ.2వేలు నగదు బహుమతితో పాటు ట్రోఫీలను అందుకున్నారు. మిగిలిన ఏడు స్థానాల్లో వివిధ విభాగాల విజేతలు సర్టిఫికెట్లను ఢిల్లీ పబ్లిక్ స్కూలు చైర్మన్ నంద్యాల నాయుడు, డైరెక్టర్ నంద్యాల మనువిహార్‌లు సర్టిఫికెట్లు అందజేశారు. అండర్-9, 11, 13, 15, విభాగాల్లో మొదటి ఐదు స్థానాల్లో బాలబాలికలకు విడివిడిగా బహుమతులు అందించారు. ఆంధ్రా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలను చీఫ్ ఆర్బిటర్ జీవీ కుమార్, టోర్నమెంట్ డైరెక్టర్ బి.శ్రీనుబాబు, జిల్లా కార్యదర్శి టీవీ సురేష్‌కుమార్, స్కూలు ప్రిన్సిపాల్ దేవీదీక్షిత్‌లు పర్యవేక్షించారు.

మురుగులమ్మ తల్లికి వెండి ఘటం బహూకరణ

అమలాపురంరూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): బండారులంక గ్రామదేవత శ్రీగంగాదేవి మురుగులమ్మతల్లికి గ్రామానికి చెందిన దైవపు కోటేశ్వరరావు, సత్యవతి దంపతులు సోమవారం రెండున్నర కిలోల వెండితో తయారు చేయించిన వెండి ఘటాన్ని బహూకరించారు. తొలుత కోటేశ్వరరావు స్వగృహం వద్ద వెండి ఘటానికి పూజ, సంప్రోక్షణనిర్వహించారు.

సీఎంను కలిసిన జీఎన్ నాయుడు



యానాం, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): తమిళ నూతన సంవత్సరం సందర్భంగా రీజెన్సీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జి.ఎన్.నాయుడు, ఎండీనరాల సత్యేంద్రప్రసాద్‌లు సోమవారం పుదుచ్చేరిలోని సీఎం నివాసంలో సీఎం ఎన్.రంగసామిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రీజెన్సీ సిరామిక్స్ టైల్స్ పరిశ్రమ పునఃప్రారంభంపై రీజెన్సీ యంత్రాంగానికి చేయూత, రీజెన్సీకి అవసరమైన సహజవాయువు సరఫరా విషయంలో పుదుచ్చేరి ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు అందేలా సహకారం తదితర అంశాలపై సీఎంకు వివరించారు. రీజెన్సీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారికి సీఎం భరోసా ఇచ్చారు.

ఈదురుగాలులకు నెలకొరిగిన వృక్షాలు

అంబాజీపేట, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారంరాత్రి వీచిన ఈదురుగాలులు, భారీ వర్షానికి మండలంలో పలు వృక్షాలు నెలకొరిగాయి. అంబాజీపేట పీర్మాయిపాలెంలో భారీవృక్షాలకు విద్యుత్‌వైర్లపై పడటంతో ట్రాఫిక్‌కు తీవ్రఅంతరాయం ఏర్పడింది. అలాగే స్థానిక ఉద్యాన పరిశోధన కేంద్రం సమీపంలో ఓ చెట్టు విద్యుత్ వైర్లపై పడటంతో స్తంభాలు ధ్వంసమయ్యాయి. విద్యుత్ శాఖాధికారులు విద్యుత్‌ను సకాలంలో పునరుద్ధరించారు.

సామాజిక చైతన్యంతో కవిత్వం రాయాలి

అమలాపురం టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కవులు సామాజిక చైతన్యంతో అభ్యుదయ భావాలతో కవిత్వం రాయాలని శ్రీశ్రీకళావేదిక సీఈవో కత్తిమండ ప్రతాప్ పేర్కొన్నారు. అమలాపురంలో శ్రీశ్రీకళావేదిక ఆధ్వర్యంలో జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు. జాతీయ స్థాయిలో 147వ కవి సమ్మేళనం నిర్వహించిన ప్రతాప్ బృందాన్ని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా కన్వీనర్ బీవీవీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి టి.పార్థసారధి, జిల్లా అధ్యక్షుడు నల్లా నరసింహమూర్తి, జల్లి సుజాత, సప్పా నాగేశ్వరరావు, జాతీయ కార్యదర్శి మాకే బాలార్జున సత్యనారాయణ, పోలిశెట్టి అనంతలక్ష్మీదేవి, యెండూరి సీతామహాలక్ష్మి, శ్రీపాద రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం కవులను ఘనంగా సత్కరించారు.

గోగన్నమఠంలో అగ్ని ప్రమాదం

మామిడికుదురు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): గోగన్నమఠం గ్రామంలో సోమారం జరిగిన అగ్నిప్రమాదంలో ఓ తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఉప్పాటి సుభద్ర, చింద్రపు సత్యవతి కుటుంబాలు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. రాజోలు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. రూ.2.50 ఆస్థి నష్టం జరిగినట్టు అంచనా వేశారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

ఐ.పోలవరం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంత యువతీయువకులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు సూచించారు. కొమరగిరిలో బాబూ జగ్జీవన్‌రామ్, బీఆర్ అంబేడ్కర్ వాలీబాల్ టోర్నమెంటు నిర్వహించారు. సోమవారం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో 16 జట్లు పాల్గొన్నాయి. ముమ్మిడివరం మండలం వడ్డిగూడెం జట్టు విజేతగా నిలిచింది. ఐ.పోలవరం మండలం కొమరగిరి జట్టు రన్నర్‌గా నిలిచింది. విన్నర్‌కు నడింపల్లి సూర్యవర్మ రూ.10వేలు నగదు పురస్కారం అందించారు. రన్నర్‌కు దాట్ల పృథ్వీరాజ్ రూ.5వేలు అందించారు.


ఘనంగా స్వామివారి స్వాతి నక్షత్ర పూజలు

అంతర్వేది, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అంతర్వేది లక్ష్మీనరసింహ పుణ్యక్షేత్రంలో సోమవారం స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్ర పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వార్షిక దీక్షా మాలధారణ పూజా కార్యక్రమాన్ని అర్చకులు స్వాతినక్షత్ర పూజల్లో భాగంగా నిర్వహించారు. పంచామృతాలతో స్వామివాకి అభిషేకాలు చేశారు. అనంతరం 108 కలశాలతో అష్టోత్తర కలశాభిషేకం జరిపారు. కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల నుంచి వంద మంది భక్తులు స్వామివారి దీక్షా మాలధారణ చేపట్టారు.

వైభవంగా అయ్యప్పస్వామి జయంత్యుత్సవాలు

పి.గన్నవరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పోతవరం శివారు గణేష్ నగర్‌లో మట్టపర్తి పండు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి జయంత్యుత్సవాలు వైభవంగా నిర్వహించారు. వేదపండితులు అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకాలు, శ్రీలక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామికి పడిపూజ చేశారు. అనంతరం గణేష్‌నగర్ అయ్యప్పస్వామి సేవాట్రస్ట్, శ్రీబాలగణపతి అయ్యప్ప పీఠం నేతృత్వంలో బుద్దాల నాగరత్నం మెమోరియల్ వలంటరీ బ్లడ్ సెంటర్స్ సహస్ర బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో పలువురు రక్త దానం చేశారు. అనంతరం భారీ అన్నసమారాధన జరిగింది. పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలను మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, చెల్లిబోయిన శ్రీనివాసరావు, చొల్లంగి సత్యనారాయణమూర్తి, తోలేటి సత్తిబా బు, శేరు శ్రీనుబాబు, నిమ్మకాయల శేషయ్య తదితరులు తిలకించారు.

కవులు సమాజానికి వెలుగు: మల్లాడి



దాట్లను సత్కరిస్తున్న మల్లాడి

యానాం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): కవులు సమాజానికి వెలుగువంటి వారని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. కవి సంధ్య, సాహిత్య సాంస్కృతిక సంస్థ యానాం ఆధ్వర్యంలో ప్రముఖకవి దాట్ల దేవదానం రాజు ఏపీ ప్రభుత్వం నుంచి కళారత్న అవార్డు అందుకున్న సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. కవిసంధ్య సంపదాకులు డాక్టర్ శిఖామణి అధ్యక్షతన ఆదివారం రాత్రి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశపు హాలులో జరిగే కార్యక్రమంలో మల్లాడి మాట్లాడారు. గౌరవ అతిథిగా పరిపాలనాధికారి మునిస్వామి, డాక్టర్ పి.చిరంజీవినీ కుమారి హాజరయ్యారు.

సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం



కమిటీ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎంపీ హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే బుచ్చిబాబు

ముమ్మిడివరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం సామాజిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎంపీ హరీష్‌మాధుర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్‌గా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, సభ్యులుగా దంగేటి శ్రీనివాస్, బద్రి రమావెంకటరమణ, కుంచే శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.సాయిశృతి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ప్రజాసంఘాల నాయకులతో పాటు మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, దాట్ల పృథ్విరాజ్, గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, పొద్దోకు నారాయణరావు, దొమ్మేటి రమణకుమార్, చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపీ, మిమ్మితి చిరంజీవి, యాళ్ల ఉదయ్, ములపర్తి బాలకృష్ణ, కట్టా సత్తిబాబు, కాశి లాజర్, గుద్దటి జమ్మి, గుద్దటి వీరాస్వామినాయుడు, కర్రా శ్రీను, పాయసం చిన్నీ, మెండి కమల, వాసంశెట్టి అమ్మాజీ, పెదపూడి రుక్మిణి, కుడుపూడి మల్లీశ్వరి, ముమ్మిడివరపు వరలక్ష్మి, నీతిపూడి వంశీ, బూరుగు కలల్యాణ్, కటికదల నాని పాల్గొన్నారు.

మండపేట

• కొత్తపేట • మండపేట • రామచంద్రపురం

మురుగులమ్మకు వెండి ఘటం బహూకరణ

అమలాపురంరూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): బండారులంక గ్రామదేవత శ్రీగంగాదేవి మురుగులమ్మతల్లికి గ్రామానికి చెందిన దైవపు కోటేశ్వరరావు, సత్యవతి దంపతులు సోమవారం రెండున్నర కిలోల వెండితో చేయించిన వెండి ఘటాన్ని బహూకరించారు. తొలుత కోటేశ్వరరావు స్వగృహం వద్ద దానికి పూజ, సంప్రోక్షణ నిర్వహించారు.

ఘనంగా స్వామివారి స్వాతి నక్షత్ర పూజలు

అంతర్వేది, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అంతర్వేది లక్ష్మీనరసింహ పుణ్యక్షేత్రంలో సోమవారం స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్ర పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వార్షిక దీక్షా మాలధారణ పూజా కార్యక్రమాన్ని అర్చకులు స్వాతినక్షత్ర పూజల్లో భాగంగా నిర్వహించారు. పంచామృతాలతో స్వామివాకి అభిషేకాలు చేశారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

• జయంతి వేడుకల్లో మంత్రి సుభాష్ • పలువురు ప్రజా ప్రతినిధుల ఘన నివాళి

రామచంద్రపురం(ద్రాక్షారామ), ఏప్రిల్ 14: అంటరానితనం నిర్మూలన, సమానత్వం సాధించేందుకు తుదిశ్వాస వరకు పోరాడిన మహనీయుడు అంబేడ్కర్ అని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం మెయిన్ రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, టీడీపీ నాయకులు కొత్తపల్లి శ్రీను, చిర్రా సురేష్, జనసేన నాయకుడు బుంగరాజు, బీజేపీ నాయకులు కె.హరిబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ద్రాక్షారామ యానం సెంటర్, తోటపేట శివారు కన్నడతోటలో అంబేడ్కర్ విగ్రహాలకు మంత్రి సుభాష్ నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్తపల్లి అరుణ, టీడీపీ నాయకులు రవ్వా భూషణం, పి.సాంబశివరావు తదితరులతో పాటు, బీజేపీ నాయకుడు పెయ్యల రాంబాబు, కాశి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో జయంతి వేడుకలు: రామచంద్రపురంలోని ఆయా ప్రాంతాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వుండవిల్లి గోపాలరావు, కార్యదర్శి బొడ్డు వరహానరసింహమూర్తి, ఇతర కార్యవర్గ సభ్యులు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. మెయిన్ రోడ్డులో అంబేడ్కర్ విగ్రహానికి వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లి సూర్య ప్రకాష్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో పోలినాటి ప్రసాద్, వైసీపీ పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి జరిపారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ శ్రీదేవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఏఐటీయూసీ నాయకులు జి.రాజు, పి.రాము, పీడీఎస్‌యు నాయకుడు బి.సిద్దు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. వైఎస్ఆర్ నగర్, జల్లిపేట, గుళ్లవారిపేట తదితర ప్రాంతాల్లో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు.



కొత్తపేట పాత బస్టాండ్ సెంటర్లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

అంబేడ్కర్‌కు ఎంపీ బోస్ నివాళి

ద్రాక్షారామ, (ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం హసన్‌బాద్‌లో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఎంపీ బోస్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లి సూర్యప్రకాష్, సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు, మాజీ సర్పంచ్ గొల్లపల్లి పార్వతి తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ సతీష్‌రావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జీవితంపై నిర్వహించిన వక్తృత్వం, చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు ఎంపీ బోస్ బహుమతులు అందించారు.

మండలంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు: అంబేడ్కర్ జయంతిని ఆయా ప్రాంతాల్లో నిర్వహించారు. వేగాయమ్మపేటలో ఎంపీపీ అంబటి భవానీ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ తుకారాం తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దాం
మంత్రి సుభాష్

కె.గంగవరం, (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని మంత్రి సుభాష్ అన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సత్యవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, ఆర్థిక ఇబ్బందుల్లో సతమతమవుతున్న వారికి సొంత నిధులు రూ.5.3 లక్షలు ఆర్థికసాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కె.గంగవరం, అముజూరు తదితర గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పోలిశెట్టి చంద్ర శేఖర్, చిర్రా రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల నివాళి: అంబేడ్కర్ జయంతిని మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించారు. కె.గంగవరంలో ఎంపీపీ పంపన నాగమణి అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కోటిపల్లిలో టీడీపీ సీనియర్ నాయకుడు వెంటూరు వీర్రాఘవులు చౌదరి, గొడవర్తి రామకృష్ణ, కుందూరులో కూటమి నాయకులు జగతా రమణ, సురేష్, పాణింగపల్లిలో కొత్తపల్లి మొరార్జి, బలుసు నాగేంద్ర, కూళ్లలో సర్పంచ్ చిల్లి నాగేశ్వరరావు, గంగవరంలో సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ, కుందూరులో సర్పంచ్ పంపన సత్యానందం, బత్తుల అప్పారావు అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. పలుచోట్ల అన్న సమారాధనలు జరిపారు. జైభీమ్ యూత్ సభ్యులు, మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పామర్రు ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకులు కొప్పిశెట్టి చంద్రరావు, సలాది శేఖర్, అవసరాల రమణమూర్తి తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

మండపేట, (ఆంధ్రజ్యోతి): మండలంలో అంబేడ్కర్ జయంతిని జరిపారు. మండపేటలో జరిగిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, పార్టీనేతలతో కలిసి న్యూకాలనీ, కరాచీ సెంటర్ ఎస్సీ కాలనీలో వున్న అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కామన ప్రభాకరరావు పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి స్థానిక నేతలతో కలిసి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సత్యనారాయణ, బీజేపీ నేతలతో కలిసి కరాచి సెంటరులో వున్న అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. వైసీపీ నేతలు మండపేట మున్సిపల్ చైర్మన్ పతివాడ నూకదుర్గారాణి, వైసీపీ యువనేత తోట పృథ్వీరాజ్, వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, రెడ్డి రాజబాబు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు బాపిరాజు తదితరులు పాల్గొని అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. మండపేటలో దళితనేతలు, కొవ్వాడ అప్పన్నబాబు, దూలి జయరాజు, వెంటపల్లి జాన్‌మార్క్, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మండపల్లి దొరబాబుతోపాటు పలువురు దళితనేతలు అంబేడ్కర్ నివాళులర్పించారు.



కె.గంగవరం మండలం సత్యవాడలో నిరుపేద కుటుంబాలకు ఆర్థికసాయం చేస్తున్న మంత్రి సుభాష్

మండపేట రూరల్‌లో: ఏడిదలో గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, టీడీపీ కూటమి నాయకులు, అర్తమూరులో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, ఉప సర్పంచ్ కర్రి సత్యనారాయణ రెడ్డి, కేశవరం, ద్వారపూడి, జెడ్.మేడపాడు, ఇప్పనపాడు, తాపేశ్వరం, వై.సీతానగరం, మారేడుబాక, మెర్నిపాడు, ద్వారపూడి తదితర గ్రామాల్లో జయంతి వేడుకలను నిర్వహించారు

రాయవరం, (ఆంధ్రజ్యోతి): మండలంలో అంబేడ్కర్ జయంతిని ఆయా ప్రాంతాల్లో సోమవారం నిర్వహించారు. రాయవరం మండల ప్రజాపరిషత్ ఆవరణలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ నౌడు వెంకటరమణ నివాళులర్పించారు. రాయవరం దళితపేటలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవిల్లి రాంబాబు, పారిశ్రామికవేత్త టి.సుబ్బిరామిరెడ్డి, యోగా గురువు వెలగల ఫణికృష్ణారెడ్డి, ఎస్ఐ సురేష్ బాబు నివాళులర్పించారు. లొల్లలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో లొల్ల సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు, బీజేపీ నాయకులు శాకా దుర్గా శ్రీనివాస్, నరాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. మండలంలో ఆయా ప్రాంతాల్లో అంబేడ్కర్ జయంతిని దళిత పెద్దలు, యువత ఆధ్వర్యంలో నిర్వహించారు.



రామచంద్రపురం మండలం హసన్‌బాద్‌లో కేక్ కట్ చేస్తున్న ఎంపీ బోస్

కపిలేశ్వరపురం, (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, జడ్పీటీసీ పుట్టపూడి అబ్బులు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో కె.రత్నకుమారి, ఎంపీటీసీ సభ్యులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. మండలంలోని అంగర, పడమర ఖండ్రిక, కపిలేశ్వరపురం, టేకి, మాచర, కోరుమిల్లి, కాలేరు, వెదురుమూడి, వల్లూరు, నేలటూరు తదితర గ్రామాల్లోని దళితవాడల్లో అంబేడ్కర్ జయంతిని ఆయా గ్రామాల్లోని నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆత్రేయపురం, (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ జయంతిని ఆయా ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కె.అన్నపూర్ణ, ఎంపీడీవో వెంకటరామన్, సిబ్బంది అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ర్యాలిలో జడ్పీటీసీ బోణం సాయిబాబా, కూటమి నాయకులు పెండెం వెంకన్న, మెర్ల నాగయ్య, పాలంగి రవిచంద్ర, ఆత్రేయపురం పెదపేటలో ఎస్ఐ ఎస్.రాము, బీజేపీ నాయకులు ఉమిడిశెట్టి వెంకటేశ్వరరావు, కాలాబత్తుల చిన్నారి, తమలంపూడి రామకృష్ణరెడ్డి తదితరులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అంకంపాలెంలో ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. బొబ్బర్లంకలో వైద్య శిబిరంలో సేవలు నిర్వహించారు. ఆత్రేయపురం సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ శాఖ సిబ్బంది జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

ఆలమూరు, (ఆంధ్రజ్యోతి): మండలంలో అంబేడ్కర్ జయంతిని ఆయా ప్రాంతాల్లో సోమవారం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, ఎంపీడీవో ఎ.రాజు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ప్రకాష్ బాబు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అశోక్ అధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆలమూరులో టీడీపీ నాయకులు ఈదల సత్తిబాబు, సర్పంచ్ నాతి లావణ్యకుమార్‌రాజాతో పాటు పలువురు కూటమి నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. మండలంలో ఆయా గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించి జయంతిని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో దళిత యూత్ అధ్వర్యంలో బైక్ ర్యాలీలు నిర్వహించారు.

రాజ్యాంగ విలువలను కాపాడటమే అంబేడ్కర్‌కు నిజమైన నివాళి
కొత్తపేట ఎమ్మెల్యే బండారు

కొత్తపేట, (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ విలువలను కాపాడటమే అంబేడ్కర్‌కు నిజమైన నివాళి అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని పాత బస్టాండ్ సెంటర్లో అంబేడ్కర్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో పి.శ్రీకర్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ సుంకర మురళీమోహన్, ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో సీఐ కాత్యాయని, ఎంపీడీవో పి.నరేష్ బీజేపీ ఆధ్వర్యంలో పాలూరి సత్యానందం, జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ తదితరులు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బూసి జయలక్ష్మి, బీర ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.



మండపేటలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల తదితరులు

రావులపాలెం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా ప్రాంతాల్లో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. రావులపాలెంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆకుల రామకృష్ణ, కేవీ సత్యనారాయణరెడ్డి, చిలువూరి సతీష్‌రాజుతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. రావులపాలెం వైసీపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. గోపాలపురంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, రిటైర్డ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ వెంకటేశ్వర్లు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని యువత ర్యాలీ నిర్వహించి కేక్ కటింగ్ చేశారు.



ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

మండపేట, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ద్వారపూడి రైల్వేస్టేషన్ సమీపంలో నిర్మించిన అభయాంజనేయస్వామి నూతన ఆలయంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుతో పాటు స్థానిక కూటమినేతలు స్వామివారి ఆలయ, విగ్రహ ప్రతిష్ఠలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికారు. వైసీపీ నేత ఎమ్మెల్సీ తోట తనయుడు పృథ్వీ తదితరులు ఈ ప్రతిష్ఠలో పాల్గొన్నారు. వారి వెంట స్థానిక నాయకులు, ఆలయ నిర్వాహకులు వున్నారు.

కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కామనకు పలువురు అభినందనలు

మండపేట, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి) కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్‌సెల్ నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఏఐసీసీ సభ్యుడు కామన ప్రభాకరరావును జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. మండపేట పార్టీ కార్యాలయంలో సోమవారం అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గ ఇన్‌చార్జి సరెళ్ల ప్రసన్న కుమార్, కొత్తపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ రౌతు ఈశ్వరరావు, పార్టీ నాయకులు డి.ఉదయ భాస్కరరావు, అప్పన శ్రీరామకృష్ణ తదితరులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



విద్యార్థి వెంకటేష్‌కు నగదు అందచేస్తున్న మంత్రి సుభాష్

మెరిట్ విద్యార్థికి ఆర్థికసాయం

రామచంద్రపురం(ద్రాక్షారామ), ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో 982 మార్కులు సాధించిన కృతివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి చల్లా వెంకటేష్‌కు మంత్రి సుభాష్ రూ.10 వేలు నగదు, వాచ్ అందచేశారు. సోమవారం కుయ్యేరు గ్రామానికి చెందిన ఈ విద్యార్థి జిల్లా ప్రథమస్థానంలో నిలవడం శుభ పరిణామం అన్నారు. మంత్రి గృహంలో వాటిని అందచేసి అభినందించారు.

'చేబ్రోలు కిరణ్ వ్యాఖ్యలు అమానుషం'

మండపేట, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): టీడీపీకి చెందిన చేబ్రోలు కిరణ్ ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యలు అమానుషమని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. కిరణ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయటం అంటే మహిళల పట్ల టీడీపీకి వున్న గౌరవానికి నిదర్శనమన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.



అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి మల్లిఖార్జునరావు దంపతులు

విజయదుర్గా పీఠంలో హైకోర్టు జడ్జి పూజలు

రాయవరం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): వెదురుపాక విజయదుర్గా పీఠంలో ఏపీ హైకోర్టు జడ్జి టి.మల్లిఖార్జునరావు దంపతులు సోమవారం సందర్శించారు. వారికి పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. విజయదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన అనంతరం పీఠాధిపతి గాడ్ ఆశీస్సులు పొందారు. గాడ్ సమక్షంలో అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు, గాడ్ కుమార్తె, అల్లుడు గాదే భాస్కర నారాయణ, సత్య వెంకట కామేశ్వరి దంపతులు దుశ్శాలువ, పూలమాలలతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. జడ్జి వెంట అనపర్తి మేజిస్ట్రేట్ వంశీకృష్ణ, రాయవరం ఎస్ఐ డి.సురేష్‌బాబు, అజ్జరపు హరిబాబు, పీఆర్వో బాబి, పీఠం ప్రతినిధులు బుజ్జి, కృష్ణ ఉన్నారు.

వేధింపులపై మహిళ ఫిర్యాదు

ముమ్మిడివరం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): గురజాపులంకకు చెందిన పి.నాగభారతికి అయినాపురం కోమటిచెరువుకు చెందిన ఎం.రాజశేఖర్‌తో వివాహమైంది. భర్త, వారి కుటుంబ సభ్యులు వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ ఫిర్యాదులో పేర్కొంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి.భైరవస్వామి తెలిపారు.

గాలివాన బీభత్సం...వాలిన కొబ్బరిచెట్లు

మండపేట, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండపేటతోపాటు రూరల్‌లో ఆదివారం రాత్రి ఈదురుగాలులు బీభత్సాన్ని సృష్టించాయి. ఈదురుగాలులతో కూడిన వర్షం కారణంగా రైతులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మండపేటలోని గొల్లపుంత 15వ వార్డులో ఈదురుగాలులకు కొబ్బరిచెట్టు నెలకూలింది. విద్యుత్ వైర్లపై చెట్టుపడటంతో స్తంభాలు కూలిపోయాయి. కొబ్బరిచెట్టు విరిగిపడిపోవడంతో మూడు విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. సోమవారం ఆ ప్రాంతాన్ని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్‌తో కలిసి వెళ్లి పరిశీలించారు. విద్యుత్ స్తంభాలను వెంటనే ఏర్పాటు చేసి కరెంట్‌ను పునరుద్ధరించాలని వేగుళ్ల విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వంతెన గోడ లపై పడిన కొబ్బరిచెట్టును తొలగించటంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ గ్రంధి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ సిద్దిరెడ్డి రామన్న తదితరులు వున్నారు.



నేలకూలిన కొబ్బరిచెట్టు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

అకాల వర్షంతో రైతుల కలవరం

రాయవరం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): దాళ్వా వరికోతలు ముమ్మరమయ్యే సమయంలో వాతవరణం మార్పులతో రైతుల్లో ఆందోళన నెలకొంది. నాలుగు రోజులుగా ఏదో ఒక సమయంలో వర్షం కురవడంతో అన్నదాతలు కలవరం చెందుతున్నారు. ఉదయం నుంచి వెదురుపాక, వి.సావరం, రాయవరం, పసలపూడి, చెల్లూరు తదితర గ్రామాల్లో రైతులు కోతలు మొదలు పెట్టారు. ఆదివారం రాత్రి ఒక్కసారిగా భారీ గాలులు వీయడంతో మండలంలోని పలు గ్రామాల్లో వరిపంట నేలవాలింది. వర్షంలో ధాన్యం తడవకుండా బరకాలు కప్పి కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఏడాది పంట దిగుబడి బాగుందని ఆశపడుతున్న రైతులకు మూడు రోజులుగా వస్తున్న వాతావరణం మార్పులతో కురుస్తున్న వర్షాలు ముప్పుతిప్పలు పెడుతున్నాయని రైతులు వాపోతున్నారు.

అన్నదాతను కలవరపెడుతున్న వాతావరణం

మండపేట, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): వరి పంట చేతికందే సమయంలో వాతావరణంలో వస్తున్న మార్పులతో అన్నదాతను కలవర పెడుతున్నాయి. ఇటీవల మండపేట నియోజకవర్గంలో వరికోతలు ప్రారంభమైన నేపథ్యంలో పంట దిగుబడి ఆశాజనకంగా వున్నప్పటికి వాతావరణం మాత్రం రైతులను కలవర పెడుతోంది. ఆదివారం రాత్రి ఈదురుగాలులతోపాటు వర్షం కురవటంతో పలుచోట్ల వరి చేలు నేలకువాలాయి. మరోపక్క చేతికందిన పంటను కళ్లాల్లో రాసులు వేయటంతో తడిసి ముద్దయ్యాయి. దీంతో సోమవారం తడిసిన ధాన్యాన్ని రైతులు ఎండబెట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. వాతావరణం అనుకూలిస్తే తాము గట్టెక్కుతామని రైతులు చెబు తున్నారు. వరికోత మిషన్లతో రైతులు పంటను ఒబ్బిడి చేసు కునే పనుల్లో నిమగ్నమయ్యా రు. మండపేట నియోజక వర్గంలో ఆయా ప్రాంతాల్లో వరి కోతలు ముమ్మరంగా జరుగు తున్నాయి. ప్రకృతి కరుణించి ఈదురుగాలులు, అకాల వర్షాల నుంచి కాపాడాలని వారు వేడుకుంటున్నారు.

మామిడికాయల కోసం రెండు కుటుంబాల మధ్య గొడవ


మండపేట, ఏప్రిల్, 14(ఆంధ్రజ్యోతి) ఆదివారం రాత్రి వీచిన ఈదురుగాలులు, భారీ వర్షానికి మామిడికాయలు రాలిపోవటంతో వాటి కోసం రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో ముగ్గురు గాయపడ్డారు. మండపేట రూరల్ ఎస్ఐ బుజ్జిబాబు తెలిపిన వివరాల ప్రకారం జెడ్.మేడపాడుకు చెందిన బేబి, వీర్రాజు కుటుంబాలు పక్కపక్కనే ఉంటున్నారు. వీర్రాజుకు చెందిన మామిడి కాయలు ఆదివారం వేసిన గాలికి కాయలు పడిపోవటంతో వాటిని పక్కనే వున్న వారు తీసుంటారన్న అనుమానంతో ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధం జరిగి కొట్లాటకు దారితీసింది. దానితో ఇరు కుటుంబాలు దూషించుకుంటూ కొట్లాడు కోవడంతో బేబితోపాటు అమె భర్త చిన్న, వీర్రాజులకు గాయపడ్డారు. వారిద్దరు మండపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. ఇరువర్గాల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ బుజ్జిబాబు తెలిపారు.



మాట్లాడుతున్న గ్రామ కార్యదర్శి, ఈవోపీఆర్డీ మోహన్

సమస్యలపై సమీక్ష

కపిలేశ్వరపురం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి) : మండలంలోని అంగర, కాలేరు తదితర గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు వాసా కోటేశ్వరరావు, దాయం కావేరి శేఖర్‌బాబు అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం ఆయా గ్రామసభల్లో పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమాల్లో ఈవోపీఆర్డీ, అంగర గ్రామ కార్యదర్శి ఆర్.మోహన్, కాలేరు కార్యదర్శి సుప్రియ, అంగర ఉపసర్పంచ్ యర్రా వీరన్నబాబు, గ్రామపెద్దలు పుత్సల శ్రీనివాస్, పి.బసవ రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటరమణ

ఆర్‌జీపీఎస్ఏ గ్రామసభలు

రాయవరం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా పంచాయతీల పరిధిలో సోమవారం రాజీవ్‌గాంధీ పంచాయతీ సంస్కృతికరణ అభియాన్(ఆర్‌జీపీఎస్ఏ) 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని 12 గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామసభలో వివరించడంతో పాటు ఆయా పంచాయతీల నుంచి జమలు, ఖర్చులను వివరించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. రాయవరంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, ఎంపీపీ నౌడు వెంకటరమణ, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవిల్లి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వాడపల్లి వెంకన్న ఒక్కరోజు ఆదాయం రూ.4.79లక్షలు

ఆత్రేయపురం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి సోమవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీనెలకొంది. ఏడ వారాల నోము ఆచరించిన భక్తులు స్వామివారికి అష్టోత్తర పూజలు, నిత్యకల్యాణాలు నిర్వహించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.4,79,286 వచ్చినట్టు ఉపకమిషనర్ ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి రావులపాలానికి చెందిన ఎస్‌వీ ఈవెంట్స్ అధినేత కొప్పూరి ధర్మారెడ్డి, ఇందిర దంపతులు రూ.1,11,116 విరాళం ఇచ్చారు. దాతలకు స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని ఈవో అందచేశారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం

రాయవరం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకమని రాయవరం ఎస్ఐ డి.సురేష్‌బాబు అన్నారు. సోమవారం లొల్ల గ్రామంలో దాతలు కంటిపూడి సర్వారాయుడు, చెరుకూరి వీరవెంకట సత్యనారాయణ, గారపాటి తమ్మయ్య, అల్లూరి శ్రీనివాస చౌదరి వితరణతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్ఐ ప్రారంభించారు. సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ ఏదైనా సంఘటన, నేరాలు జరిగినప్పుడు వాటి దర్యాప్తులో సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. వ్యాపార దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నా. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన దాతలను ఎస్ఐ అభినందించారు. దాతల వితరణతో గ్రామంలో ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా గ్రామ సచివాలయం వద్ద ఎస్ఐ సీసీ కెమెరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పాతూరి రాంబాబు, విశ్వమానవతా సంస్థ ప్రతినిధి జనార్థనరెడ్డి, గుండుపునీడి వీర్రాజు, పాతూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు నిరసన

ఆత్రేయపురం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ర్యాలి గ్రామంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డదారిలో రిజర్వేషన్లను వర్గీకరించిన విధానం రాజ్యాంగానికి తూట్లు పొడవడమేనని నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కప్పల శ్రీధర్, పాలంగి రవిచంద్ర, జైపాల్ రెడ్డి, గూడపాటి శ్రీను తదితరులు నిరసనలో పాల్గొన్నారు.



ర్యాలిలో ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న దృశ్యం